తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 208 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 02 జనవరి - 2025 | పేజీలు : 8 | వెల : 04/-

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై సూచనలు
- కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళదామన్న సీఎం
- స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజలకు చేరువ కావాలని సూచన

శాసనసభ / హైదరాబాద్ :ఎవరెవరు ప్రజలకు దగ్గరగా ఉన్నారో తన వద్ద వివరాలు ఉన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చి శుభాకాంక్షలు చెబుతున్న మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీలకు ఆయన దిశా నిర్దేశనం చేశారు. వారితో కాసేపు ప్రభుత్వం, పార్టీ గురించి మాట్లాడారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంపై ఆయన సూచనలు చేశారు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళదామన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు దగ్గరగా ఉండాలన్నారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజలకు చేరువ కావాలన్నారు. ఈరోజు నుంచి ప్రజాప్రతినిధులతో మాట్లాడతానని... ఎవరెవరు ప్రజలకు దగ్గరగా ఉన్నారో తెలుసన్నారు.



## సీఎం ఎదుట లొంగిపోయిన మావో అగ్ర నేత మల్లోజుల వేణు భార్య


4వ పేజీలో

- మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం సంకల్పం
- నేడు కీలక పరిణామం
- మహా సీఎం ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయిన తారక్క
- తారక్క తలపై రూ.1 కోటి రివార్డు

## తప్పుడు సమాచారం ఇస్తే శిక్షార్హుడినంటూ రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంట!: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం


4వ పేజీలో

- రైతుబంధు కోసం సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలనడం దారుణమని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టారని విమర్శ
- కేసీఆర్ 11సార్లు రైతుబంధు ఇచ్చారన్న హరీశ్ రావు

## అక్కడ నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేసే హక్కు ఉంది కానీ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ వివరణ



4వ పేజీలో

- నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేసే హక్కు ఉందన్న రంగనాథ్
- మానవతా దృక్పథంతో 24 గంటల గడువు ఇచ్చినట్లు వెల్లడి
- చట్టాలను పాటిస్తూ.. కోర్టు తీర్పులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నట్లు వెల్లడి

## ఫార్ములా - ఈ కేసులో పస లేదు... అదొక లొట్టపీసు కేసు

- అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదన్న కేటీఆర్
- ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని చూస్తున్నారని మండిపాటు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా


4వ పేజీలో

శాసనసభ / హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఈడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. హైకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో చూద్దామని అన్నారు.ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తప్పని కేటీఆర్ చెప్పారు. ఫార్ములా ఈ-కార్ కేసులో పస లేదని... అదొక లొట్టపీసు కేసు అని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానాలే లేవని ఎద్దేవా చేశారు. ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.

## రిపబ్లిక్ డే పరేడ్.. టికెట్లు ఎలా బుక్ చేసుకోవాలంటే..?

శాసనసభ / హైదరాబాద్ : గణతంత్ర వేడుకలకు దేశ రాజధాని ముస్తాబవుతోంది. కర్తవ్యపథ్‌లో నిర్వహించే పరేడ్‌కు దేశవ్యాప్తంగా ఔత్సహికులు హాజరవుతుంటారు.త్రివిధ దళాల విన్యాసాలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకుంటాయి. వీటిని వీక్షించేందుకు ముందస్తుగా బుకింగ్ చేసుకోవడం తప్పనిసరి. వీటి టికెట్లను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి పీఐబీ తాజాగా ప్రకటన విడుదల చేసింది.దిల్లీలో గణతంత్ర దినోత్సవ పరేడ్ బీటింగ్ రీట్రీట్ రిహార్సల్‌ను తిలకించేందుకు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా టికెట్లను పొందవచ్చు. మొబైల్ యాప్



ద్వారా వీటిని బుక్ చేసుకోవచ్చు. వీటితోపాటు దిల్లీలోని సేనా భవన్, శాస్త్రీ భవన్, జంతర్ మంతర్, ప్రగతి మైదాన్, రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనూ వీటిని నేరుగా పొందవచ్చు.

## సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవి



శాసనసభ / హైదరాబాద్ : మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో సమస్యలు చాయ్ తాగినంత త్వరగా పరిష్కరిస్తామని చెప్పిన వారే ఇప్పుడు ఏమి చేస్తున్నారు?అని ఆమె ఎద్దేవా చేశారు. బుధవారం గద్వాలలో 23 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆమె, వీరి డిమాండ్లకు పూర్తిగా మద్దతు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవి. వీరిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. 23 రోజులుగా సమ్మె జరుగుతున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరం," అని పేర్కొన్నారు.ఆమె ప్రభుత్వం వైఖరిని ప్రశ్నిస్తూ, "ఇప్పటికైనా ఎస్ఎస్ఏ ఉద్యోగ సంఘాలతో చర్చలు ప్రారంభించి, వీరి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి," అని కోరారు. అంతేకాదు, బీజేపీ తరపున ఎస్ఎస్ఏ ఉద్యోగుల పోరాటానికి అండగా ఉంటామని, ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ న్యాయం సాధించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆమె వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం మరియు సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల ఉద్యమానికి బలం చేకూర్చడం లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## జూబ్లీ బస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



శాసనసభ / హైదరాబాద్ : సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్ (జూబ్లీ బస్ స్టాండ్) లో ప్రయాణికులతో ముచ్చటించారు మంత్రి పొన్నం ప్రభాకర్.బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. జేబీఎస్ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..జేబీఎస్ లో శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు .. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు.బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

## ముంబయి దాడుల సూత్రధారి తహవూర్ రాణా భారత్‌కు అప్పగింత..!


4లో

## సంధ్య థియేటర్ ఘటన..డీజీపీ,హైదరాబాద్ సీపీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు


4లో

## సీటెట్ కీ, ఓఎంఆర్ ఆన్సర్ షీట్లు విడుదల.. డౌన్‌లోడ్ ఇలా..



శాసనసభ
గురువారం 02 జనవరి - 2024

## ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులు



ఉక్రెయిన్‌పై రష్యా దాడుల ఉద్ధృతి కొనసాగుతోంది. కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో మరోసారి విరుచుకుపడింది.కీవ్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా భారీగా క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్ట్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాస భవనాలు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు.కాగా రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సహాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడడంతో మంటలు చెలరేగాయని అన్నారు.రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలికసదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా ఉక్రెయిన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పుతిన్ సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పేర్కొన్నారు.

## సెన్సెక్స్ 109 పాయింట్లు డౌన్.. ఫ్లాట్‌గా నిఫ్టీ.. మరింత పతనమైన రూపాయి




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు క్యాలెండర్ సంవత్సరం చివరి రోజును సూచీలు స్వల్ప నష్టాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో ఈ ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..రోజంతా నష్టాల్లో చలించాయి. ఐటీతో పాటు కొన్ని బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. మధ్యాహ్నం కాస్త భారీ నష్టాల నుంచి కోలుకోవడం సానుకూలాంశం. దీంతో సెన్సెక్స్ 100 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ ఫ్లాట్‌గా ముగిసింది.సెన్సెక్స్ ఉదయం 77,982.57 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,248.13) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,560.79 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 109.12 పాయింట్ల నష్టంతో 78,139.01 వద్ద ముగిసింది. నిఫ్టీ కేవలం 0.10 పాయింట్ నష్టంతో 23,644.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 13 పైసలు క్షీణించి 85.65గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, జొమాటో, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బంగారం ఔన్సు 2626 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## తలవెంట్రుకులు కిలో ధరెంత తెలుసా..?



తలవెంట్రుకులు మన రూపాన్ని మార్చడంలో, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన తలవెంట్రుకులకు ఎందుకు అంత డిమాండ్ ఉంది అనేది అర్థం చేసుకోవడానికి కొన్ని కారణాలు ఉన్నాయి వాటిని ఓసారి పరిశీలిద్దాం.తల వెంట్రుకులు మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయి.ప్రతి ఒక్కరికి తమకంటూ ఒక ప్రత్యేకమైన స్టైల్ ఉంటుంది. ఈ స్టైల్‌ను తల వెంట్రుకుల ద్వారా బయటకు ప్రదర్శించవచ్చు. ఉదాహరణకు, కొందరు తమను తాము ఆధునికంగా చూపించుకోవడానికి చిన్నగా కత్తిరించుకుంటారు, మరికొందరు సంప్రదాయంగా పెంచుకుంటారు.

**తలవెంట్రుకులకు ఎందుకు అంత డిమాండ్?**

తలవెంట్రుకులు మన రూపానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతిబింబం. అందుకే వాటికి ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. ప్రతి కాలంలోనూ కొత్త కొత్త హెయర్ స్టైల్స్ ట్రెండ్ అవుతూ ఉంటాయి. వాటిని అనుసరించాలనే కోరిక వల్ల వెంట్రుకులకు డిమాండ్ పెరుగుతుంది.వెంట్రుకుల సంరక్షణకు అనేక రకాల ఉత్పత్తులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి.వెంట్రుకుల సమస్యలను పరిష్కరించేందుకు అనేక రకాల శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి.ముఖ్యంగా మహిళలలో వెంట్రుకులపై ఎక్కువ శ్రద్ధ ఉంటుంది. వారికి వెంట్రుకులు అనేది వ్యక్తిత్వాన్ని ప్రదర్శించే ఒక ముఖ్యమైన అంశం.ఇ

**తలవెంట్రుకుల ధర**

సహజ రంగు, నిగమనం, మందం, పొడవు వంటివి ధరను నిర్ణయిస్తాయి. ఉదాహరణకు, కురుల వెంట్రుకులు సాధారణంగా సరళ రేఖా వెంట్రుకుల కంటే ఎక్కువ ధర పలుకుతాయి.వెంట్రుకులకు ఉన్న డిమాండ్ మరియు అందుబాటులో ఉన్న సప్లై కూడా ధరను నిర్ణయిస్తాయి. వెంట్రుకులతో కోట్ల వ్యాపారం జరుగుతుంది. అలాగే నాణ్యత, పొడవు బట్టి వీటి ధరను డిసైడ్ చేస్తారు. 8 నుంచి 12 అంగుళాల పొడవుగా ఉండే హెయిర్‌కు 8 వేల రూపాయల నుంచి రూ. 10 వేల వరకు పలుకుతుంది. ఈ వెంట్రుకలను విగ్గుల తయారీకి వాడుతుంటారట. మహిళల హెయిర్ నాణ్యత కంటే పురుషుల జుట్టే బలంగా ఉంటుందని అధ్యయనం చెబుతోంది. మగాళ్ల జుట్టును సముద్రంలో ఓడలకు లంగరు వేయడానికి ఉపయోగిస్తారు. వేరే దేశాలతో పోల్చుకుంటే ఇండియాలోనే హెయిర్స్‌కు కోట్లలో వ్యాపారం జరుగుతుందని లెక్కలు వెల్లడిస్తున్నాయి.

## అంబానీ నెల కరెంట్ బిల్లుతో ఎన్ని వేల ఇళ్లకు కరెంట్ ఇవ్వొచ్చో తెలుసా...?



**శాసనసభ / హైదరాబాద్ :** 2024వ సంవత్సరం ముగింపు దశకు చేరుకుంది. ఇంకా కొన్ని రోజుల్లో 2025 మొదలుకాబోతుంది. ఈ సమయంలో 2024లో చాలానే మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి.ఇక ఏడాదే ప్రపంచ కుబేరుడు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, నీతూ అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ వివాహం అంగరంగవైభంగా జరిగింది.అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ లు వివాహం బంధంతో ఒక్కటయ్యారు. అంబానీ ఇంట మూడురోజులపాటు పెళ్లి వేడుకలకు దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ఇతర రంగాల్లోని సెలబ్రిటీలంతా ఈ వివాహానికి తరలివచ్చారు.ముంబయిలోని వీధులన్నీ అతిథులతో నిండిపోయాయి.దాదాపుగా 2500 మంది ముఖ్యఅతిథులుగా వచ్చారని తెలుస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ సెలబ్రిటీలు అంబానీ ఇంట పెళ్లిలో తెగ సందడి చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన హీరోలు సైతం ఈ వివాహానికి రావడం జరిగింది. టీమిండియా క్రికెటర్లు , మాజీ ఆటగాళ్లు సైతం ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.అలాగే ఈ పెళ్లికి రూ.5000 కోట్లు ఖర్చు అయ్యాయి. అంబానీ ఆస్తుల్లో రూ.5000 కోట్లు అంటే 0.05 శాతం మాత్రమే.ఇది వారికి చాలా అంటే చాలా చిన్న ఖర్చు. అలాగే ఈ ఏడాది అంబానీకి సంబంధించిన మరో వార్త నెట్టింట వైరల్‌గా మారింది. 2024లో అంబానీ నెల కరెంట్ బిల్లు కూడా హాట్ టాపిక్‌గా మారింది. అంబానీ ఇంటికి నెలనెలా వచ్చే విద్యుత్ బిల్లు ఎంతో తెలిస్తే మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. అంబానీ ఇంటికి విద్యుత్ బిల్లు అక్షరాలా రూ.70 లక్షలు వస్తుందట.ఎందుకంటే ఆంటీలియా భవనం మొత్తం ప్రతి నెలా 6,37,240 యూనిట్ల కరెంట్ వినియోగిస్తోంది. దీనికి కారణంగానే నెలకు కరెంట్ బిల్లు రూ.70 లక్షలు తగ్గకుండా వస్తుందని తెలుస్తోంది. అంబానీ ఇంటికి సప్లై చేసే విద్యుత్తుతో 7 వేల మధ్యతరగతి ఇళ్లకు సరిపడా కరెంట్ సప్లై చేయొచ్చట. ముంబైలో ముఖేష్ నీతా అంబానీ దంపతులకు అత్యంత ఖరీదైన భవనం కలిగి ఉందనే విషయం తెలిసిందే. 27 అంతస్తుల కలిగిన ఈ భవనాన్ని ఆంటీలియా అని పిలుస్తుంటారు.ఈ భవనం ఖరీదు రూ.15 వేల కోట్లు. ముంబైలోని బాంద్రాలో ఈ భవనం ఉంది.

## కేటీఆర్‌కు దిల్ రాజు అదిరిపోయే కౌంటర్





**శాసనసభ / హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆయన నటించిన 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షోస్ రోజున ఎటువంటి సమాచారం లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లడంతో అక్కడ భారీ తొక్కిసలాట ఏర్పడింది. ఈక్రమంలో రేవతి అనే ఓ మహిళ మరణించారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రి పాలయ్యాడు. ఈ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కూడా కేసులు నమోదయ్యాయి.ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. భారీ ట్విస్ట్‌ల మధ్య అల్లు అర్జున్ బెయిల్‌పై బయటకు వచ్చారు. అల్లు అర్జున్ అరెస్ట్ రాజకీయ రంగు పులుముకున్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయినందుకే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు గుప్పించారు. తాజాగా దీనిపై తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు స్పందించారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం అంటూ FDC చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు.సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటు మాటున జరిగిన వ్యవహారం కాదని అందరికీ తెల్పిందేని చెప్పుకొచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కాంక్షించారని తెలిపారు.తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందన్నారు.

## ఇండియాతో సంబంధాలపై బంగ్లా ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు..



**శాసనసభ /హైదరాబాద్ :** బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వ పతనం తర్వాత, భారత్-బంగ్లాల మధ్య సంబంధాలు మునుపటిలా లేవు. ఆ దేశంలో ఇస్లామిక్ రాడికల్ భావజాలం, హిందువులపై దాడులు, భారత్ వ్యతిరేకత నానాటికి పెరుగుతోంది.దీనికి తోడు బంగ్లాదేశ్ ఇటీవల కాలంలో పాకిస్తాన్‌తో సంబంధాలను పెంచు కుంటోంది.ఈ పరిణామాలు భారత్‌కి ఆందోళనకరం గా మారాయి.ఇదిలా ఉంటే, భారత్-బంగ్లాదేశ్ మధ్య క్షీణిస్తున్న సంబంధాలపై ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ మౌనం వీడారు. ఆయన డైలీ ప్రోథోమ్ ఆలోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరు దేశాల సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశాన్ని "ముఖ్యమైన పొరుగుదేశం"అని చెప్పారు. ఇండియాపై బంగ్లాదేశ్ అనేక విధాలుగా ఆధారపడి ఉందని వెల్లడించారు. రెండు దేశాల మధ్య "గివ్ అండ్ టేక్ రిలేషన్స్" ఉన్నాయని, ఇది న్యాయం, సమానత్వంపై ఆధారపడి ఉందని, ఈ సూత్రాల ఆధారంగా ఢాకా, న్యూఢిల్లీతో మంచి సంబంధాలను కొనసాగిస్తుందని చెప్పారు. "భారతదేశం ఒక ముఖ్యమైన పొరుగు దేశం. మనం అనేక విధాలుగా భారత్‌పై ఆధారపడి ఉన్నాం. మరియు భారతదేశం కూడా మన నుండి సౌకర్యాలను పొందుతోంది. వారి ప్రజలు పెద్ద సంఖ్యలో బంగ్లాదేశ్‌లో అధికారికంగా మరియు అనధికారికంగా పనిచేస్తున్నారు. ఇక్కడ నుండి చాలా మంది వైద్య చికిత్స కోసం భారతదేశానికి వెళతారు. మేము వారి నుండి చాలా వస్తువులను కొనుగోలు చేస్తాము. కాబట్టి బంగ్లాదేశ్ స్థిరత్వంపై భారత్‌కు చాలా ఆసక్తి ఉంది. ఇదీ ఇచ్చిపుచ్చుకునే సంబంధం" అని ఆర్మీ చీఫ్ చెప్పారు. రెండు దేశాల సంబంధాలు న్యాయబద్ధతపై ఆధారపడి ఉండాలని, బంగ్లాదేశ్ పౌరులు భారత్ తమపై ఆధిపత్యం చెలాయిస్తుందని భావించకూడదని అన్నారు.ఈశాన్య భారతదేశం భద్రతను నిర్ధారించడా నికి బంగ్లాదేశ్ నుంచి భారత్ సహకారం గురించి ప్రశ్నించగా.. బంగ్లాదేశ్ భారతదేశ వ్యూహాత్మక ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ చేయదని, అదే సమయంలో న్యూఢిల్లీ నుండి అదే విధంగా ఆశిస్తానని హామీ ఇచ్చారు, రెండు దేశాలు తమ ప్రయోజనాలను సమానంగా అనుసరించాలని అన్నారు.షేక్ హసీనా పదవీ నుంచి దిగిపోవడాన్ని ఆర్మీ చీఫ్ "చారిత్రకమైనది"గా పిలిచారు.బంగ్లాదేశీయులు ఇప్పుడు స్వేచ్ఛ, న్యాయమైన, శాంతియుత ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం బంగ్లాదేశ్ ఆర్మీ సహకరిస్తుందని చెప్పారు.

## జనవరి 2 నుంచి టెట్ పరీక్షలు



**శాసనసభ / హైదరాబాద్ :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్) 2024 పరీక్షలు గురువారం(జనవరి 2) నుంచి ప్రారంభం కానున్నాయి. 17 జిల్లాల్లో 92 పరీక్షా కేంద్రాలలో కంప్యూటర్ బేస్డ్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.గురువారం నుంచి పది రోజుల పాటు 20 సెషన్లలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు టిజి టెట్ చైర్మన్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇవిఎన్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు రెండో సెషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి రోజు తొలి సెషన్‌కు ఉదయం 7.30 గంటలకు, రెండో సెషన్‌కు 12.30 గంటలకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రెండోసారి నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు మొత్తం 2,75,773 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పేపర్ 1కు 94,327 దరఖాస్తులు రాగా, పేపర్ 2కు 1,81,426 దరఖాస్తులు వచ్చాయి. ఏమైనా సమస్యలు ఉంటే అభ్యర్థులు 7032901383, 9000756178,7075088812,7075028881,7075028882, 7075028885 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## గర్ల్స్ హాస్టల్ బాత్‌రూమ్‌లో వీడియోలు తీశారని విద్యార్థినుల ఆందోళన



**శాసనసభ / హైదరాబాద్ :** మేడ్చల్ సమీపంలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్‌లో జరిగిన ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.హాస్టల్ బాత్‌రూముల్లో కెమెరాలు అమర్చినట్లు విద్యార్థినిలు గుర్తించి, రహస్యంగా వీడియోలు తీస్తున్నారన్న ఆరోపణలతో ఆందోళనకు దిగారు. ఈ దారుణ ఘటనపై విద్యార్థినిలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.వీడియోలు తీసిన వారు హాస్టల్‌లో పనిచేస్తున్న వంట సిబ్బంది కావచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధ్యులను తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు. తమ గోప్యతకు భంగం కలిగించిన ఈ దారుణ ఘటనపై కళాశాల యాజమాన్యం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే కాలేజీకి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థినులతో మాట్లాడి, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినుల ఆందోళనను తగ్గించేందుకు వారు ప్రయత్నిస్తున్నారు.అనుమానితులపై పోలీసులు కేసు నమోదు చేసి, కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థినుల భద్రతకు సంబంధించి ఈ ఘటన అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. కళాశాల యాజమాన్యం భద్రతా వ్యవస్థను సమీక్షించి, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు కోరుతున్నారు.

## రెండు రోజుల్లో రూ.680కోట్ల మద్యం అమ్మకాలు



**శాసనసభ / హైదరాబాద్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాల ద్వారా ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం లభించింది. కేవలం రెండు రోజుల్లోనే రూ.680 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా, డిసెంబర్ 31న రూ.282 కోట్ల విలువైన అమ్మకాలు, డిసెంబర్ 30న రూ.402 కోట్ల అమ్మకాలు నమోదు అయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2620 వైన్స్ షాపులు, 1117 బార్లు, రెస్టారెంట్లు, పబ్‌ల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా మంగళవారం రాత్రి 9 గంటల నుంచి బుధవారం ఉదయం 2 గంటల వరకు ఎక్సైజ్ శాఖ 40 ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించింది. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఈ దాడుల్లో నాలుగు కేసులు నమోదయ్యాయి. రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి పట్టుబడింది. ఒక పబ్ పరిసర ప్రాంతంలో ఇద్దరు వ్యక్తుల వద్ద డ్రగ్స్ పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. నిషేధిత మద్యం, డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందిని డైరెక్టర్ అభినందించారు.నూతన సంవత్సర వేడుకల కోసం ఎక్సైజ్ శాఖ మొత్తం 287 ఈవెంట్లకు అనుమతులు మంజూరు చేసింది. ఈ అనుమతుల ద్వారా రూ.56.46 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 243 అనుమతులు, మిగిలిన జిల్లాల్లో 44 అనుమతులు ఇచ్చారు. డిసెంబర్ 31న మంజూరు చేసిన 224 అనుమతుల ద్వారా రూ.44.76 లక్షలు వచ్చినట్లు వెల్లడించారు. ఈ వేడుకల సందర్భంగా ఎక్సైజ్ శాఖ తగిన నిఘా ఏర్పాటు చేసి, మద్యం అమ్మకాల పర్యవేక్షణతో పాటు అక్రమ కార్యకలాపాలను అడ్డుకుంటూ విజయవంతంగా నిర్వహించింది.

## పాకిస్థాన్ అమ్మాయితో ప్రేమాయణం.. సరిహద్దులు దాటి కటకటాల్లోకి!



ఫేస్‌బుక్‌లో ఏర్పడిన ఇద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. తన ప్రేయసిని కలుసుకునేందుకు ఆ యువకుడు అక్రమంగా దేశ సరిహద్దులు దాటి వెళ్లాడు. అక్కడి పోలీసుల చేతికి చిక్కి.. కటకటాల పాలయ్యాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌కు చెందిన 30 ఏళ్ల బాదల్ బాబుకు పాకిస్థాన్‌లోని పంజాబ్‌కు చెందిన మహిళతో ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. అది క్రమంగా ప్రేమగా మారింది.'ఆమెను కలిసేందుకు బాదల్ బాబు ఇండియా–పాక్ సరిహద్దును దాటి ఆ దేశానికి అక్రమంగా వెళ్లాడు. విషయం తెలుసుకున్న అక్కడి పోలీసులు మండి బహుద్దీన్ పట్టణంలో అతడిని అరెస్టు చేసి.. అక్కడి చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల కస్టడీ విధించింది. డిసెంబరు 27న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్ వెళ్లేందుకు బాదల్ బాబు ప్రయత్నించడం ఇది మొదటిసారేం కాదు. గతంలో రెండుసార్లు ప్రయత్నించి విఫలమయ్యాడు. మూడోసారి విజయవంతంగా ప్రేయసి దగ్గరికి చేరుకున్నప్పటికీ.. పోలీసుల చేతికి చిక్కాడు. బాదల్ బాబు అక్రమ ప్రవేశంపై పాక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇక్కడికి రావడానికి కేవలం ప్రేమ వ్యవహారమే కారణమా? దీని వెనక ఇంకేమైనా కారణాలున్నాయా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

## మైనర్‌పై అత్యాచారం.. ట్యూషన్ టీచర్‌కు 111ఏళ్ల జైలు



ఓ అత్యాచార కేసులో కేరళలోని ఫాస్ట్–ట్రాక్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. మైనర్‌పై అత్యాచారానికి పాల్పడిన ట్యూషన్ టీచర్‌కు 111 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. అంతేకాకుండా రూ. 1.05 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఏడాది జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. కేరళకు చెందిన మనోజ్ (44) ప్రభుత్వ ఉద్యోగి. ఇంటివద్ద ట్యూషన్‌లు చెబుతుండేవాడు. తన వద్దకు ట్యూషన్‌కు వచ్చే ఇంటర్ విద్యార్థినిపై ఓరోజు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఫొటోలు తీయడంతోపాటు ఇతరులకు పంపించాడు. ఆ ఘటనతో భయపడిపోయిన అమ్మాయి.. ట్యూషన్‌కు వెళ్లడం మానేసింది. విషయం తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2019లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు.. ఫోన్ స్వాధీనం చేసుకొన్నారు. ఫోరెన్సిక్ పరీక్షలో ఫొటోలు తీసినట్లు నిర్ధరణ అయ్యింది. ఘటన జరిగిన రోజు తాను ఆఫీసులోనే ఉన్నానంటూ బుకాయించాడు. కానీ, కాల్ రికార్డులు, ఫోన్ లొకేషన్ ఆధారంగా ఘటన జరిగిన రోజు అతడు ఇంటి సమీపంలోనే ఉన్నట్లు తేలింది. ఈ కేసుపై విచారణ జరిపిన స్పెషల్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు.. నిందితుడికి 111 ఏళ్ల కఠిన శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

## అలా చేస్తే భార్య పారిపోతుంది: వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై అదానీ ఆసక్తికర వ్యాఖ్యలు



**శాసనసభ / డెస్క్:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాలని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో వ్యాఖ్యానించారు. దీనిపై పలువురు వ్యాపారవేత్తలు, ప్రముఖులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. తాజాగా ఇదే అంశంపై అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థతో మాట్లాడారు."వర్క్–లైఫ్ బ్యాలెన్స్ విషయంలో మీరు అనుసరిస్తోన్న విధానాలను ఇతరులపై రుద్దొద్దు. కొందరు నాలుగు గంటలు కుటుంబానికి సమయం వెచ్చించి ఆనందాన్ని పొందుతారు. మరొకరి ఆలోచన వేరేలా ఉంటుంది. అది వారి బాలెన్స్. పనిలోనే నిమగ్నమైపోతే.. భార్య పారిపోతుంది. మీకు నచ్చిన పనులు చేస్తే మీ జీవితంలో సమతుల్యత ఉంటుంది. కుటుంబం, ఉద్యోగం ఇవే మనకు ప్రపంచం. పిల్లలు కూడా మన నుంచి ఇవే విషయాలు గమనించి, ఆచరిస్తుంటారు. ఇక్కడ ఎవరూ శాశ్వతంగా ఉండిపోవడానికి రాలేదు. ఆ విషయం అర్థమైనప్పుడు మన జీవితం సరళంగా మారుతుంది" అని అదానీ (%+ఖుఝఎ ాఝఅఱ%) అన్నారు. గతంలో ఓ పాడ్‌కాస్ట్‌లో నారాయణమూర్తి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డాయో.. మనమూ అలాగే పనిచేయాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పనిచేయాలని సూచించారు. దీనిపై మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా.. మరికొందరు బాస్‌లు మాత్రం నారాయణ మూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

## నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే కూల్చివేతలా?: హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం



**శాసనసభ / హైదరాబాద్ :** నగరంలోని ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి..24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడంపై అసహనం వ్యక్తం చేసింది. కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే పద్ధతి కొనసాగిస్తున్నారని.. ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని న్యాయస్థానం హెచ్చరించింది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారని ఖాజాగూడలో హైడ్రా నిర్మాణాలను కూల్చి వేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె. లక్ష్మణ్ విచారణ చేపట్టారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని కొన్ని నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తర్వాతనే చర్యలు చేపట్టారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారని జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. అయితే, నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా? నోటీసులు జారీ చేసి బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణల తొలగింపునకు సంబంధించి చట్టప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఆదేశించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ వివరణ తీసుకొని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అప్పు తీర్చమని అడిగితే.. నకిలీ పోలీసులతో దాడి



**శాసనసభ / ఒంగోలు :** బాకీ డబ్బులు ఎగ్గొట్టడంతో పాటు భారీగా సొమ్ము కాజేసేందుకు నకిలీ పోలీసులతో నాటకమాడిన నిందితుడితోపాటు అతనికి సహకరించిన వారిని ఒంగోలు పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్ మీడియాకు మంగళవారం వెల్లడించారు. శ్యామ్‌కుమార్ ఒంగోలులోని భాగ్యనగర్ రెండో లైన్‌లో సెలూన్ షాపు నిర్వహిస్తున్నాడు. అవసరాల కోసం ఒంగోలుకు చెందిన ఓ వ్యక్తి వద్ద ఆరు నెలల క్రితం రూ. 10 లక్షలు అప్పు తీసుకున్నాడు. నెలలు గడిచినా డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో, అప్పు ఇచ్చిన వ్యక్తి ఒత్తిడి పెంచాడు. అప్పు ఎగ్గొట్టడంతో పాటు, ఎలాగైనా అతని నుంచి భారీగా డబ్బు కాజేయాలని శ్యామ్ కుమార్ పథకం పన్నాడు. తనకు పరిచయం ఉన్న హైదరాబాద్‌లో ఫ్యాషన్ డిజైనింగ్ చేస్తూ అప్పుడప్పుడు చిన్న చిన్న యూట్యూబ్ వీడియోలు చేసే విజయలక్ష్మిని సంప్రదించాడు. తనకు సహాయం చేయాలని, అందుకు ప్రతిఫలంగా డబ్బులు ఇస్తానని చెప్పడంతో హైదరాబాద్ నుంచి సందాపురం శ్రీశైలం, దోర్నాల శ్రీశైలంను హైదరాబాద్ నుంచి ప్రకాశం పంపించింది. హైదరాబాద్ కృష్ణానగర్‌లో సినిమా షూటింగ్‌లకు అద్దెకు దుస్తులు సప్లై చేసే వారి నుంచి నాలుగు జతల పోలీస్ యూనిఫామ్ తీసుకున్నారు. ఈనెల 29న ఉదయం ఒంగోలులోని శ్యామ్ కుమార్ రూమ్ వద్దకు చేరుకున్నారు. పథకంలో భాగంగా అదే రోజు సాయంత్రం 4.30గంటలకు తన రూమ్ వద్దకు వస్తే డబ్బులు ఇస్తానని చెప్పడంతో బాధితుడు శ్యామ్‌కుమార్ చెప్పిన రూమ్ వద్దకు వెళ్లాడు. అప్పటికే అక్కడ విజయవాడకు చెందిన ఓ యువతి గదిలో ఉంటోంది. పథకం ప్రకారం పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న నలుగురు ఒక్కసారిగా వచ్చి బాధితుడిపై దాడి చేసి రేప్ కేసు పెడతామని బెదిరించారు. ఎస్ఐ యూనిఫామ్‌లో ఉన్న వ్యక్తి బాధితుడి వద్ద ఉన్న ఉంగరం లాక్కుని, దుస్తులు తీసేశారు. రూ. కోటిన్నర ఇవ్వాలని లేకపోతే ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెడతామని బెదిరించారు. డబ్బులు ఎగ్గొట్టేందుకు శ్యామ్ కుమార్ ఇదంతా చేశాడని గుర్తించిన బాధితుడు.. వెంటనే ఒంగోలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు చలగర్ల సాయిశ్యామ్ కుమార్, నిమ్మల విజయలక్ష్మి, సందాపురం శ్రీశైలం, సురేష్, అంబర్‌పేట శ్రీలక్ష్మి, కొక్కిరపాటి దుర్గాప్రసాద్, దోర్నాల వినోద్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాజు, శ్రీశైలం పరారీలో ఉన్నట్టు ఎస్పీ తెలిపారు.

## సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులు: టీజీఎస్ ఆర్టీసీ

**శాసనసభ / హైదరాబాద్:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. ఏపీలోని ప్రధాన నగరాలకు సర్వీసులు.. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడపనుంది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవర ం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను www.tgsrtcbus.in లో చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040–69440000, 040–23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

## న్యూ ఇయర్ వేళ.. ఊరించే మెసేజ్‌లు నమ్మొద్దు: పోలీసుల విజ్ఞప్తి




**శాసనసభ / డెస్క్:** కొత్త ఆశలకు రెక్కలు తొడిగి ఆనందంగా నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భాన్ని ఆసరా చేసుకొని సైబర్ నేరస్థులు రెచ్చిపోయే ప్రమాదం ఉంది.'కొత్త' మోసాలతో బ్యాంకు ఖాతాలను కొల్లగొట్టే ముప్పు పొంచి ఉంది. అందువల్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు, డిస్కౌంట్ కూపన్లు, ఆఫర్ కూపన్లు, ఫ్రీ ఈవెంట్ పాస్‌లు, ఏపీకే ఫైల్స్, ఆకర్షణీయ చిత్రాలు, సందేశాలను మీకు పంపాలంటే ఇక్కడ క్లిక్ చేయండి అంటూ ఊరిస్తూ వచ్చే మెసేజ్‌లు, లింక్‌ల పట్ల జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు. వీటి ద్వారా మీ పర్సనల్ డేటాతో పాటు బ్యాంకు ఖాతాలు చోరీ అయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఎవరైనా అనుమానాస్పద లింక్‌పై క్లిక్ చేసినా, మోసపోయినా వెంటనే 1930ను సంప్రదించడం, లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

## సంక్షేమం, అభివృద్ధి.. ప్రజల సహకారంతో చేసి చూపిస్తాం: చంద్రబాబు



**శాసనసభ / అమరావతి:** తెలుగు ప్రజలందరికీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో ప్రజలకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు."2024లో ప్రజలు ఇచ్చిన చారిత్రక తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది. కేవలం ఆరు నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను ఆవిష్కృతం చేశాం. పేదవాడి భవిష్యత్‌కు భరోసా కల్పిస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచాం. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లోనే చెల్లించి రైతన్నల్లో సంతోషాన్ని నింపాం. ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. సరికొత్త విధానాలు అమలు చేయడం ద్వారా ఏపీకి మళ్లీ పెట్టుబడులు రప్పిస్తున్నాం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికాం. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోంది. 'స్వర్ణాంధ్ర–2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి.. ప్రజలందరి సహకారంతో చేసి చూపిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఏర్పాటైన సిట్‌లో మార్పులు



**శాసనసభ / అమరావతి:** రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, స్మగ్లింగ్‌పై సమగ్ర విచారణ కోసం ఏర్పాటైన సిట్ బృందంలో మార్పులు చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల దర్యాప్తు, విచారణ కోసం గతంలో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. బృందంలో కొందరు సభ్యుల నియామకంపై వచ్చిన అభ్యంతరాలపై స్పందించిన ప్రభుత్వం సిట్‌లో మార్పులు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు, బీసీ సంక్షేమశాఖ కాకినాడ ఈడీ ఎ. శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమశాఖ కర్నూలు ఆర్జేడీ పి. రోహిణి, విజయనగరం జిల్లా పౌరసరఫరాల అధికారి కె. మధుసూదన్‌రావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాల సరస్వతి సిట్ సభ్యులుగా ఉన్నారు. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో నమోదైన 13 కేసులపై సిట్ విచారణ జరపనుంది. సిట్‌లో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ హోదా అధికారులు, పౌర సరఫరాల శాఖకు చెందిన అధికారులు ఉన్నారు. గతంలో నియమించిన నలుగురు డీఎస్పీలపై అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో ఇతర శాఖల అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## పంజాబ్ ప్రభుత్వం కీలక నిర్ణయం.. పాకిస్థాన్‌లో భగత్‌సింగ్ గ్యాలరీ



లాహోర్: పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌ను 93 ఏళ్ల క్రితం విచారించిన చారిత్రక పూంచ్‌హౌస్‌లోని 'భగత్ సింగ్ గ్యాలరీ'ని పర్యాటకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చింది. భగత్ సింగ్ జీవితం, స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన చిత్రాలు, లేఖలు, వార్తాపత్రికలు, విచారణ వివరాలు, ఇతర పత్రాలు ఆ గ్యాలరీలో ప్రదర్శనకు ఉంచారు. పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జహీద్ అక్తర్ జమన్ సోమవారం ఈ గ్యాలరీని ప్రారంభించారు. స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పోరాటఘట్టాలను ప్రదర్శనకు ఉంచినట్లు అక్తర్ జమన్ పేర్కొన్నారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రభుత్వం తొలిసారిగా 2018లో భగత్ సింగ్ కేసు ఫైల్‌కు సంబంధించిన కొన్ని రికార్డులను ప్రదర్శించింది. అందులో అతడికి ఉరిశిక్ష అమలు, కొన్ని లేఖలు, ఫొటోలు, వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు ఇతర అంశాలు ఉన్నాయి. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న నేరంపై భగత్ సింగ్‌ను 23 ఏళ్ల వయస్సులో బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23, 1931న లాహోర్‌లో ఉరితీసింది. బ్రిటిష్ పోలీస్ అధికారి జాన్ పి. సాండెర్స్‌ను హత్య చేశారన్న నేరాభియోగంపై భగత్ సింగ్‌తోపాటు రాజ్‌గురుపై అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించిన పలు పత్రాలను తాజాగా పాక్ పంజాబ్ ప్రభుత్వం గ్యాలరీలో ఉంచింది. భగత్ సింగ్ దళంలో సుమారు 24 –25 మంది సభ్యులు ఉండేవారు. వీళ్లంతా దేశంలోని పలు ప్రాంతాలకు వెళ్లి ఉద్యమాలు చేపట్టారు. వీళ్లని బ్రిటిష్ పోలీసు బలగాలు, ఏజెన్సీలు ఎలా పసిగట్టాయి. వారి లింక్‌ను ఎలా ఛేదించాయన్న వివరాలకు సంబంధించిన దస్త్రాలను కూడా గ్యాలరీలో ఉంచారు. మంగళవారం భగత్ సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ ఛైర్మన్ అడ్వకేట్ ఇంతియాజ్ రషీద్ ఖురేషీ మాట్లాడుతూ.. ఈ గ్యాలరీకి 'షాద్‌మన్ చౌక్‌గా' నామకరణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు.

( మొదటి పేజీ తరువాయి )

## సీఎం ఎదుట లొంగిపోయిన మావో అగ్ర నేత మల్లోజుల వేణు భార్య

నూతన సంవత్సరం వేళ మహారాష్ట్రలో కీలక పరిణామం జరిగింది. గడ్చిరోలి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట తారక్క సిదాం సహా 11 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టులలో ప్రముఖ దండకారణ్య జోనల్ కమిటీ సభ్యురాలు విమల చంద్ర సిదాం అలియాస్ తారక్క ఉన్నారు. గత 38 సంవత్సరాలుగా నక్సలిజం ఉద్యమంలో ఉన్నారు. తారక్కపై రెండు కోట్లకుపైగా రివార్డు ఉంది. తారక్క. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణు భార్య. తారక్కపై దాదాపు 170 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నక్సలిజం ముగింపు దశకు చేరుకుందని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. రాజ్యాంగ సంస్థల ద్వారానే తమకు న్యాయం జరుగుతుందని మావోయిస్టులు భావిస్తున్నారని తెలిపారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తున్న నేపథ్యంలో మావోయిజం క్షీణిస్తోందని చెప్పారు. గడ్చిరోలి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నక్సలైట్ల ప్రాబల్యం తగ్గుముఖం పట్టిందని, నక్సలిజం అంతం కాబోతోందని అన్నారు. సమీప భవిష్యత్తులో గడ్చిరోలిలో విమానాశ్రయం వస్తుందని,గడ్చిరోలి ఓడరేవులను అనుసంధానించే జలమార్గాలను కూడా సర్వే చేయనున్నట్లు సీఎం ఫడ్నవిస్ తెలిపారు.

## ఫార్ములా-ఈ కేసులో పస లేదు... అదొక లొట్టపీసు కేసు

ఇది తనపై చేసిన ఆరో ప్రయత్నమని చెప్పారు.ఫార్ములా రేసు కావాలనేది తన నిర్ణయమని... రేసు వద్దనేది రేవంత్ నిర్ణయమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 27న భారీ బహిరంగసభను నిర్వహిస్తామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవారికి రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. రీజనల్ రింగ్ రోడ్డులో రూ. 12 వేల కోట్ల కుంభకోణం జరగబోతోందని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీంకోర్టుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ఈ ఏడాది ఉపఎన్నికలు రావచ్చని జోస్యం చెప్పారు.

## సీటెట్ కీ, ఓఎంఆర్ ఆన్సర్ షీట్లు విడుదల.. డౌన్‌లోడ్ ఇలా..

కేంద్రీయ ఉపాధ్యాయ అర్హత పరీక్షఆన్సర్ కీ విడుదలైంది. గత నెలలో దేశవ్యాప్తంగా సీటెట్ పరీక్షలు జరగ్గా..అభ్యర్థుల ఓఎంఆర్ ఆన్సర్ షీట్లు, కీని అధికారిక వెబ్‌సైట్‌లో అధికారులు అప్‌లోడ్ చేశారు. జనవరి 1 నుంచి 5వ తేదీ అర్ధరాత్రి 11.59గంటల వరకు ఇవి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆన్సర్ కీల పట్ల ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈలోగా అభ్యర్థులు ఒక్కో ప్రశ్నకు రూ.1000 చొప్పున (నాన్-రిఫండ్) చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ అభ్యర్థులు లేవనెత్తిన అభ్యంతరాలు నిజమేనని తేలితే వారు చెల్లించిన మొత్తాన్ని రిఫండ్ చేస్తారు. త్వరలోనే సీటెట్ ఫలితాలు వెల్లడించనున్నారు. ఆన్సర్ కీ డౌన్‌లోడ్ కోసం అభ్యర్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేయాల్సి ఉంటుంది.సీటెట్ కీ కోసం క్లిక్ చేయండి సీబీఎస్ఈ నిర్వహించే ఈ పరీక్షలో సాధించిన స్కోరును కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయ నియామకాల్లో పరిగణనలోకి తీసుకుంటారు. సీటెట్‌లో సాధించిన స్కోర్‌కు జీవిత కాల వ్యాలిడిటీ ఉంటుంది.

## సంధ్య థియేటర్ ఘటన.. డీజీపీ, హైదరాబాద్ సీపీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు

సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వాలని తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నోటీసులు జారీ చేసింది.డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయవాది రామారావు.. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ప్రీమియర్ షోకి అల్లు అర్జున్ రావడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం వల్లే తొక్కిసలాట జరిగి రేవతి మృతి చెందిందని, బాలుడికి తీవ్ర గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషన్ సంధ్య థియేటర్ ఘటనపై సీనియర్ ర్యాంక్ పోలీసు అధికారితో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.

## తప్పుడు సమాచారం ఇస్తే శిక్షార్హుడినంటూ రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంట!: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం

తామిచ్చే సమాచారం అంతా సరైనదేనని, తప్పుడు సమాచారం ఇచ్చినా... తప్పుడు లెక్కలు తేలినా మీరు తీసుకోబోయే చర్యలకు శిక్షార్హుడినంటూ రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. రైతు భరోసా విషయంలో ఇలా సెల్ఫ్ డిక్లరేషన్ కోరడం దారుణమన్నారు. ఇలా చేయడం ద్వారా రైతులను నేరస్తులుగా భావించడమే అన్నారు.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని విమర్శించారు. వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి, సీఎం రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారన్నారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారని హరీశ్ రావు గుర్తు చేశారు.కానీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఓ మాట... అధికారంలో ఉంటే మరో మాట అని విమర్శించారు. రుణమాఫీకి షరతులు పెట్టి సగం మంది రైతులకు మాఫీ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతో కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఇచ్చారని హరీశ్ రావు తెలిపారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు షరతులు పెడతారా? అన్నారు. రుణమాఫీ కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని హరీశ్ రావు వాపోయారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతులు ఇంట్లో కాలు బయటపెట్టకుండా నేరుగా వారి ఖాతాల్లో రైతుబంధు పడేదన్నారు. రైతుబంధు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

## ఘనంగా నిర్వహించిన అనంత చంద్రశేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు







**చండూర్ జనవరి 1 (శాసనసభ న్యూస్) :** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామ బస్ స్టాండ్ దగ్గర చండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, బంగారిగడ్డ మాజీ ఎమ్.పీ.టీ.సీ. పల్లె వెంకన్న, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జనార్దన్, కల్లెట్ల మారయ్య, స్వామి, ఇర్గి వెంకటేశం, బోయపల్లి బిక్షం, అందిర్కా శేఖర్ మర్రి మల్లేష్, పోలే యాదయ్య, ఇర్గి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ




పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున తరలి వచ్చిన గ్రామ ప్రజలు,మహిళలు,యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### డిసెంబర్ 31 సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ

### జిల్లావ్యాప్తంగా 1230 మంది పోలీస్ సిబ్బందితో నాకాబంది జిల్లాలో పలుచోట్ల చెక్ పోస్టులు





**చండూర్ జనవరి 1 (శాసనసభ న్యూస్) :** పట్టణ కేంద్రంలో తనిఖీలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడ్డ పలువురిపై కేసులు నమోదు చేశారు. న్యూ ఇయర్ వేడుకల్లో న్యూసెన్స్ , ఆక్సిడెంట్స్ జరగకుండా భారీ ఏర్పాటు చేశారు.

## ఐరోపాకు గ్యాస్ రవాణా నిలిపేసిన రష్యా, ఉక్రెయిన్.. 5 దశాబ్దాల సరఫరాకు బ్రేక్

**శాసనసభ / హైదరాబాద్ :** నూతన సంవత్సరం వేళ యూరోపియన్ దేశాలకు రష్యా, ఉక్రెయిన్ దేశాలు షాకిచ్చాయి. ఐదు దశాబ్దాల నుంచి కొనసాగుతున్న గ్యాస్ రవాణాను జనవరి 1న న్యూఇయర్ సమయంలో అనూహ్యంగా నిలిపేసింది. దీంతో ఐరోపా దేశాలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.గత రెండేళ్లకుపైగా రష్యా, ఉక్రెయిన్ మధ్య తీవ్ర యుద్ధం సాగుతోంది. ప్రస్తుతం కూడా తీవ్ర దాడులు జరుగుతూనే ఉన్నాయి. యుద్ధానికి ముగింపు పలికే సూచనలు కనబడడం లేదు. అయితే రష్యా నుంచి ఐరోపాకు గ్యాస్ సరఫరా అవుతుంటుంది. అయితే ఉక్రెయిన్ భూభాగం నుంచే పైపులైన్ ద్వారా వెళ్తోంది. అయితే ప్రస్తుతం రష్యా.. ఉక్రెయిన్‌పై భీకరదాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా ఆదాయ వనరులపై దెబ్బ కొట్టాలని ఆలోచన చేస్తోంది. దీంతో ఉక్రెయిన్ మీద నుంచి వెళ్తున్న గ్యాస్ రవాణాను నిలిపివేస్తూ.. రష్యా ఆర్థిక మూలాలను దెబ్బకొట్టొచ్చని భావించింది. ఈ నేపథ్యంలో ఐరోపాకు ఉక్రెయిన్ మీద నుంచి వెళు న్న గ్యాస్ సరఫరాను నిలిపివేసినట్లు ప్రకటించింది. అలాగే రష్యా కూడా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. మొత్తానికి నూతన సంవత్సరం వేళ ఐరోపాకు శత్రు దేశాలకు షాకిచ్చాయి. దీంతో ఐదు దశాబ్దాల గ్యాస్ రవాణా ఆగిపోయింది. అత్యంత శీతాకాలంలో గ్యాస్



సరఫరా నిలిచిపోవడంతో ఐరోపాలో భారీ డిమాండ్ పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7 గంటల నుంచి రష్యన్ ప్రవాహాలు తమ భూభాగం అంతటా నిలిచిపోయాయని కైవ్‌లోని ఇంధన మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. వాస్తవానికి ఐరోపా-రష్యా మధ్య కూడా ఒప్పందం ముగుస్తోంది. కానీ అంతకంటే ముందుగానే ఉక్రెయిన్-రష్యా మధ్య రాజకీయ తగాదాలు నెలకొనడంతో పుతిన్ సర్కార్ ముందుగానే నిలిపేసింది. 2009లో కూడా ఉక్రెయిన్ మీదుగా యూరప్‌కు వెళ్లే రష్యన్ ప్రవాహాలు దాదాపు రెండు వారాల పాటు నిలిచిపోయాయి. గడ్డకట్టే ఉష్ణోగ్రతల సమయంలో 20 కంటే ఎక్కువ దేశాలు ప్రభావితమయ్యాయి. 2006లో స్వల్ప అంతరాయం ఏర్పడింది.

## ముంబయి దాడుల సూత్రధారి తహవూర్ రాణా భారత్‌కు అప్పగింత..!

26/11 ముంబయి దాడుల సూత్రధారి తహవూర్ రాణాను అమెరికా నుంచి భారత్ తీసుకొచ్చే ప్రయత్నాల్లో కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. అతడిని త్వరలోనే భారత్‌కు అప్పగించనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆంగ్ల పత్రిక ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టులో అమెరికాలోని న్యాయస్థానం అతడిని నేరగాళ్ల ఒప్పందం కింద భారత్‌కు అప్పగించవచ్చని పేర్కొంది. అంతేకాదు అతడికి వ్యతిరేకంగా న్యూదిల్లీ తగినన్ని సాక్ష్యాలు సమర్పించినట్లు తెలిపింది. దీంతోపాటు న్యాయమూర్తి కూడా రాణా ఈ నేరంలో భాగస్వామి కావచ్చనే అభిప్రాయం వ్యక్తంచేశారు.రాణాపై ఇప్పటికే ముంబయి పోలీసులు 26/11 దాడులకు సంబంధించి దాదాపు 405 పేజీల ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. పాక్ ఐఎస్ఐ ఏజెన్సీ, లష్కరే తొయిబా ఉగ్రవాద సంస్థతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అందులో పేర్కొన్నారు. నేరగాళ్ల ఒప్పందం ప్రకారం దాని పరిధిలోకి వచ్చిన వ్యక్తికి ఒకే నేరానికి రెండుచోట్ల శిక్షలు అనుభవించడం కుదరదు. ఈనేపథ్యంలో రాణా అప్పీల్ చేసుకొన్న ప్యానెల్ కూడా అతడికి ఇది వర్తించదని తేల్చిచెప్పింది.26/11 దాడులకు ముందు ఆ కుట్ర మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరించినట్లు చెబుతున్నారు. దాదాపు 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచయం. ముంబయిలో ఉగ్రవాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది. ఉగ్ర దాడులు, కుట్రపై రాణా, హెడ్లీపై కేసులు నమోదు చేశారు. 26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొన్నారు.పాకిస్థాన్ ఉగ్రవాదులు నవంబర్ 26, 2008 రాత్రి పాక్ నుంచి కొలాబా సముద్రతీరానికి చేరి ముంబయిలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయిన ఉగ్రవాదులు అత్యంత రద్దీగా ఉండే ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్‌లోకి చొరబడ్డారు. వెంటనే వారి చేతుల్లో ఉన్న ఏకే-47 తుపాకులతో తూటాల వర్షం కురిపించారు. .

## కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారు



**శాసనసభ / హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారని. కాంట్రాక్టర్ల నుండి 8 నుండి 14 శాతం కమిషన్ లు తీసుకుంటున్నారని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య పాల్గొని , మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన ఇప్పటి వరకు ఫీజు బకాయిలు రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఫీజు బకాయిల విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ప్రజల్లో తిరుగుబాటు వస్తే , ప్రభుత్వానికే నష్టమని ఆర్ కృష్ణయ్య అన్నారు. ఆ పరిస్థితి రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని , పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిల కోసం ఈ నెల 3న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లు ముట్టడికి ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు.

## అయోధ్య, వారణాసి ఆలయాల్లో న్యూఇయర్ రద్దీ.. కొన్ని గంటల్లోనే రికార్డ్ దర్శనం



**శాసనసభ / హైదరాబాద్ :** నూతన సంవత్సరం వేళ దేశ వ్యాప్తంగా ప్రజలు ఆలయాలకు పోటెత్తారు. ఉదయం నుంచే దర్శనాలు చేసుకోవడం ప్రారంభించారు. దీంతో ఆయా ఆలయాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి.ఇదిలా ఉంటే ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరానికి, వారణాసిలోని బాబా శ్రీ కాశీ విశ్వనాథ ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో సమీప ప్రాంతాలన్నీ భక్తుల రాకతో కిటకిటలాడిపోయాయి. పలుచోట్లు వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సాయంత్రం 4 గంటల సమయానికి 3.5 లక్షల మంది భక్తులు ప్రార్థనలు చేసేందుకు బాబా శ్రీ కాశీ విశ్వనాథుని ఆశీస్సులు పొందేందుకు ఆలయాన్ని సందర్శించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బుధవారం వారణాసిలో తెల్లవారుజామున 3 గంటల నుంచి బాబా శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ పవిత్ర ప్రాంగణానికి భారీ సంఖ్యలో వచ్చినట్లు పేర్కొన్నారు. సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. ఏడాది తొలిరోజు సూర్యోదయం కోసం భక్తుల ఆసక్తి చూపించారు.స్థానిక పరిపాలన అంచనాల ప్రకారం.. కొత్త సంవత్సరం సందర్భంగా అయోధ్యలో ఇప్పటికే రెండు లక్షల మందికి పైగా భక్తులు శిబిరాలు ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం ఉదయం దాదాపు మూడు లక్షల మంది భక్తులు రాముడ్నిదర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. గతేడాది జనవరి 22న అయోధ్యలోని రామమందిరానికి ప్రతిష్ఠాపన జరిగింది. రాత్రి వరకు ప్రవేశం కొనసాగుతుందని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది.గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ప్రపంచం మొత్తం నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటోందని రామ్ టెంపుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. శీతాకాలంతో పాటు సెలవులు రావడంతో అధిక సంఖ్యలో సందర్శకుల సంఖ్యకు పెరిగిందని వెల్లడించారు. పాఠశాలలు, కోర్టులు, వ్యవసాయ పనులు లేకపోవడంతో పెద్ద సంఖ్యలు తరలివచ్చినట్లుగా పేర్కొన్నారు. గోవా, నైనిటాల్, సిమ్లా, ముస్సోరీ వంటి సాంప్రదాయ పర్యాటక ప్రాంతాలకు బదులుగా అయోధ్యకు యాత్రికులకు పెరిగినట్లుగా రాయ్ చెప్పారు. రద్దీని అదుపు చేసేందుకు భారీగా పోలీసులు మోహరించారు. ట్రాఫిక్ ఆంక్షలు విధించామని, 24 గంటలూ వాహన తనిఖీలు నిర్వహించామని స్థానిక అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఒకరోజు ముందుగానే భక్తుల రద్దీ పెరిగింది. మంగళవారం సాయంత్రం నాటికి రెండు లక్షల మందికి పైగా యాత్రికులు దర్శనం పూర్తి చేసుకున్నారు. స్థానిక, బయటి ప్రాంతాల సందర్శకులు పట్టణంలోకి రావడంతో హోటళ్లు, ధర్మశాలలు, హోమ్‌స్టేలు పూర్తిగా నిండిపోయాయి.

## అక్కడ నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేసే హక్కు ఉంది కానీ: కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ వివరణ

హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ ఇచ్చారు. నిన్న ఉదయం ఖాజాగూడ భగీరథమ్మ చెరువు వద్ద హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడి ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై వివరణ ఇచ్చారు. తాము నిబంధనలు పాటిస్తూనే అక్రమ నిర్మాణాలను కూల్చివేశామన్నారు.నీటి వనరుల్లోని నిర్మాణాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేసే హక్కు ఉందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఇదే అంశంపై తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిందన్నారు. చట్టాలను పాటిస్తూనే... కోర్టులను గౌరవిస్తూనే తాము ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు.బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాలనే తొలగించామని రంగనాథ్ వెల్లడించారు. నోటీసులు ఇవ్వకుండానే కూల్చవచ్చని... కానీ మానవతా దృక్పథంతో ఇరవై నాలుగు గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. నోటీసులు ఇచ్చాక కూడా 24 గంటల్లో ఖాళీ చేయనందునే కూల్చివేశామన్నారు.ఖాజాగూడలోని బ్రాహ్మణకుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం నాడు ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు ఇచ్చి ఇరవై నాలుగు గంటలు కూడా గడవకముందే ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించింది. ఇలాగే చేస్తే హైడ్రా కమిషనర్‌ను కోర్టుకు పిలవాల్సి ఉంటుందని హెచ్చరించింది. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 02 జనవరి - 2025 ‖ 5పేజీ

# బిజెపిమండల నూతన అధ్యక్ష అభిప్రాయ సేకరణ




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 1 :** బీజేపీ నూతన మండల అధ్యక్ష ఎన్నికల అభిప్రాయ సేకరణ మండలంలోని బూత్ అధ్యక్షులు,బీజేపీ క్రియాశీల సభ్యులతో గురువారం చింతపల్లి పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు మహేష్ గౌడ్,కట్ట సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన బీజేపీ మండలంలోని బూత్ అధ్యక్షులు,బీజేపీ క్రియా శీల సభ్యుల సమావేశం ఏర్పాటు చేయబడుతుందని,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి మండల ఎన్నికల అధికారి నేతాళ్ల వెంకటేష్ యాదవ్, మండల ఎన్నికల పర్యవేక్షకులు నూకల వెంకటనారాయణ రెడ్డి పాల్గొని నూతన బీజేపీ మండల అధ్యక్షుని ఎన్నిక కొరకు అభిప్రాయ సేకరణ చేస్తారని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని బూతు అధ్యక్షులు,క్రియాశీలక సభ్యుల నుండి అభిప్రాయ సేకరణ, సూచన ఉన్న ప్రతి ఒక్కరు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేసి నూతన అధ్యక్షుని ఎన్నికకు సహకరించగలరని బొడ్డు మహేష్ గౌడ్, కట్ట సైదులు కోరారు.

# బిజెపి అభివృద్ధికి కృషి

**బూత్ అధ్యక్షులుగా గౌర శ్రీశైలం, గంగల శేఖర్ ఎంపిక మాజీ ఉప సర్పంచ్ దిండి నాగేశ్వర్ రెడ్డి ప్రకటన**




**యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 01):.** భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఉపసర్పంచ్ దేంది నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలో తమ్మలోని గుడా గ్రామములో స్థానిక ఎన్నికల కమిటీని ఎన్నుకున్నారు. 12వ బూతు అధ్యక్షుడు గౌర శ్రీశైలం, 13వ బూత్ అధ్యక్షుడు గంగల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పనిచేయాలని వారు సూచించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గ్రామంలో సర్పంచ్, వార్డు మెంబర్లు కైవాసం చేసుకోవాలని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాలే శ్రీశైలం, గంగల శ్రీశైలం, బలం శ్రీశైలం, వెంకటేష్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు నూతనోత్సహంతో ముందుకు సాగాలి

**యేసుక్రీస్తు ప్రభువును ప్రతి ఒక్కరూ ఆరాధించాలి**
**చెడును వదిలిపెట్టి... మంచిని స్వీకరించాలి**
**కురిమిద్ద ఏంబీ కర్మెల్ చర్చి పాస్టర్ రెవ. కె.దినాకర్**
**అంబరాన్నంటిన 2025 నూతన సంవత్సర వేడుకలు**
**ఘనంగా కుర్మిద్ద చర్చిలో నూతన సంవత్సర వేడుకలు**




**యాచారం శాసనసభ న్యూస్ (జనవరి01 ) :** 2025 నూతన సంవత్సరంలో క్రైస్తవులు నూతనోత్సహంతో ముందుకు సాగాలని కుర్మిద్ద ఎంబీ కర్మెల్ చర్చి పాస్టర్ రెవ కె.దినాకర్ అన్నారు. ఏసుక్రీస్తు మార్గం సర్వ మానవాళికి అనుసరణీయం అని, ఆయనను ప్రతి ఒక్కరూ ఆచరించి ఆయన బాటలో మనందరం నడవాలని అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబీ కర్మెల్ ప్రార్థన మందిరంలో 2025 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పాటలు... లోక రక్షకా.. ఏసు ప్రభువా కాపాడు అంటూ భక్తులు ప్రార్థించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినకర్ క్రైస్తవ సోదరులను ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు. గడిచిన సంవత్సరంలో చెడు అలవాట్లను వదిలిపెట్టి, నూతన సంవత్సరంలో మంచి అలవాట్లతో ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఏసుక్రీస్తును వెంబడిస్తూ మంచి ప్రవర్తన కలిగి దినదినం అభివృద్ధి చెందుతూ ఆత్మీయంగా బలపడాలన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. సమాజ శాంతి స్థాపన కోసం జన్మించిన మహనీయుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. పాపాలు పోవుట కోసమే క్రీస్తు లోకానికి వచ్చాడని అన్నారు. 2024 సంవత్సరంలో ఎదురైన అనుభవాలు దృష్టిలో పెట్టుకొని నూతన సంవత్సరంలో మరింత పట్టుదల కృషితో ముందుకు సాగాలని కోరారు. 2025 నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని అన్నారు. ఏసుక్రీస్తు ప్రభును ప్రతి ఒక్కరూ ఆరదించాలన్నారు. నూతన సంవత్సర వేడుకలతో అందరికీ శుభాలు కలుగాలని, ప్రతి ఇంటిలో వెలుగులు నిండాలని ఏసుక్రీస్తును కోరారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరునొకరు తినిపించుకొని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం పెద్దలలో కలిసి ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకల్లో పాస్టర్ మణికుమార్, ఏమిమా, దీవెన, సోమలింగం, లక్ష్మయ్య, రామచందర్, పౌలు, సంఘం పెద్దలు, యూత్, క్రైస్తవ సోదరీ, సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే పత్రిక శాసనసభ

## 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ముచ్చర్ల సంపత్




**యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 01) :** ప్రజల కోసం పనిచేసే పత్రిక శాసనసభ అని కాంగ్రెస్ మండల కార్యదర్శి ముచ్చర్ల సంపత్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలో మాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిబ్బందితో ఘనంగా శాసనసభ 2025 వ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్రికలు నైతిక విలువలు పాటించాలన్నారు. ప్రజా సమస్యలు వెలికి తీసి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేసేలా పనిచేయాలని సూచించారు. సమాజంలో పత్రికలు, జర్నలిస్టులు చాలా కీలకంగా పనిచేయాలన్నారు. నేటి సమాజం దోపిడి వ్యవస్థగా మారిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరేలా చేయాలని ఆయన ఆశించారు. భవిష్యత్తులో శాసనసభ పత్రిక ప్రజల మధ్యను వార్త సమాచారం ద్వారా ముందుకెళ్లాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, సభావత్ కిషన్ నాయక్, వస్కుల మైసయ్య, గొల్లపల్లి పాండు గౌడ్, గొల్లపల్లి భాస్కర్ గౌడ్, గిరి సాయికుమార్, చిన్నోళ్ల యాదయ్య, సభావత్ కిషన్ నాయక్, వీరమల్ల బిక్షం గౌడ్, యాట కుమార్ ముదిరాజ్, జంగిలి యాదయ్య, చిన్నోల్ల చిన్న వెంకటేష్, గడ్డమీది నరసమ్మ, బోడ ఆగమ్మ, గిరి మంజుల, గిరి యాదమ్మ, గిరి సుగుణమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి



**చండూర్ జనవరి 1 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండల కేంద్రములో జరిగిన సమావేశంలో భూమి లేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి రూ. 12 వేల స్కీంకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. వివిధ కారణాల వలన జాబు కార్డు లేని పరిస్థితి ఉన్నదని, దాని ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయడమనేది సరికాదన్నారు. ఈ ఆలోచనకు ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పి గ్రామ సభలు నిర్వహించి భూమి లేని ప్రతి కూలిని,పేదలకు ఈ స్కీంకు ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ పథకంలో కేవలం ఉపాధి కూలీలను మాత్రమే తీసుకుంటామని అనడం సరి కాదని వారుఅన్నారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు 40 లక్షల మంది ఉంటే కేవలం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్తింప చేస్తామనడం నిరుపేదలను ఈ పథకానికి దూరం చేయడమేనని వారు అన్నారు. గ్రామ,వార్డు సభలు నిర్వహించి భూమి లేని వారిని గుర్తించి వారికి భూమి లేని కార్డు ఇవ్వాలని వారు సూచన చేశారు. ప్రభుత్వ నిబంధనలను సంవరించి గ్రామ సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక చేసి పారదర్శకంగా నిర్వహించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల అంజయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బల్లెం స్వామి, గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం నాయకులు ఈరటి వెంకటయ్య, రైతు సంఘం మండల నాయకులు కొత్తపల్లి నరసింహ, రజక సంఘం నాయకులు లక్ష్మయ్య, శాలివాహన సంఘం మండల నాయకులు నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంలో గాయపడ్డ సభావత్ గ్యానికి న్యాయం చేయాలని ఫిర్యాదు

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 01 :** చింతపల్లి మండలం పోలెపల్లి అనుబంధ గ్రామమైన వెంకట్ నాయక్ తండాకు చెందిన సభావత్ గ్యాని చింతపల్లి మండల పరిధిలోని కాటన్ మిల్లులో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. పోయిన నెల తేదీ 30 న రాత్రి 10:00 గంటల సమయంలో పని ముగించుకుని, తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా రాజ్యానాయక్ తండా వద్దకు రాగానే దేవరకొండకు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా వెనక నుండి ఢీకొట్టగా సభావత్ గ్యానికి బలమైన దెబ్బలు తగలగా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నవీన ఆసుపత్రిలో గ్యాని భార్య సభావత్ సోని చేర్పించి జనవరి 1వ తేదీ బుధవారం చింతపల్లి పోలీస్ స్టేషన్లో న్యాయం చేయాలని ఫిర్యాదు చేసారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.యాదయ్య తెలిపారు.

# ఎమ్మెల్యేకు, ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**వరికుప్పల సుధాకర్**




**యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 01):.** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తిరుమల హిల్స్ గడ్డి అన్నారం, ప్రశాంత్ నగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలే బోకేనతో, శాలువతో సన్మానించి కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, మలక్పేట్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, ఇబ్రహీంపట్నంలో 40 వేల మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే రంగారెడ్డికి మంత్రి పదవి రావాలని కోరారు.

# రాజ్యానాయక్ తండాలో చోరీ

**8 తులాల బంగారం, 20 తులాల వెండి, 1లక్ష 50 వేలు చోరీ.**




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 1 :** చింతపల్లి మండలం రాజ్య నాయక్ తండాకు చెందిన వడ్త్యా ముత్యాలీ 75, అను ఆమె ఒంటరిగా ఇంట్లో ఉండగా, మంగళవారం అర్థ రాత్రి తర్వాత 02:00 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి ముత్యాలిపై దాడి చేసి మెడలో, బీరువాలో ఉన్న 8 తులాల బంగారు ఆభరణాలు (పుస్తెల తాడు, ఇతర గొలుసులు), అలాగే బీరువాలో వున్న 20తులాల వెండి,1లక్ష 50వేల రూపాయలు అపహరించుకు వెళ్లారు. బాధితురాలి కొడుకు వడ్త్యా భాష ఫిర్యాదు మేరకు క్లూస్ టీంను పిలిపించి విచారణ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ .యాదయ్య తెలిపారు.

# ఎమ్మెల్యే ఎం. ఆర్. ఆర్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన వెదిరె సికిందర్ రెడ్డి.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 1 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశివుడు గౌడ్. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి,మంచాల మండల కో-ఆప్షన్ మెంబెర్, వాజీద్ భాయ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్రర్, ఉపాధ్యక్షులు భాస్కర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, నిశాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అయ్యప్ప సంకీర్తనలతో ఆధ్యాత్మిక శోభ

- తులేకలాన్ లో ఇరుముడి పూజ.
- ఇరుముడితో శబరిమలకు స్వాముల పయనం
- ప్రత్యేక పూజలు చేసిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 1 :** ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ , ఇరుముడి పూజ కార్యక్రమాన్ని బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ధన్ రాజు గురుస్వామి , జనార్దన్ గౌడ్ గురుస్వాములు ఆద్వర్యంలో జరిగిన ఈ అయ్యప్ప మహా పడిపూజకు ముఖ్యఅతిధులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు గురుస్వాముల మంత్రోచ్చారణ మధ్య పడిపూజ ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి, వినాయకుడు, మణి కంఠ స్వాముల విగ్రహాలను అందంగా అలంకరించారు. 18మెట్లను పూలతో తీర్చిదిద్దారు. అయ్యప్ప స్వాముల భక్తి గీతాలాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం కనబడింది. పలు గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తు వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. సత్తు రాంచంద్రారెడ్డి , మమత దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఇరుముడులు దరించిన స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు , మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు , మాజీ సర్పంచ్ లు బీరప్ప , చిలుకల యాదగిరి , సింగల్ విండో వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఉపసర్పంచ్ రాజిరెడ్డి , వీరయ్య , వెంకటేష్ , జనార్దన్ రెడ్డి , గజ్జ గిరి , రమేశ్ , నగేష్ , పాండు , శ్రీశైలం , జానకిరాం , కృష్ణమోహన్ రెడ్డి , జంగారెడ్డి , జగన్ , శ్రీకాంత్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చండూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకన్న



**చండూర్ జనవరి 1(శాసనసభ న్యూస్):** చండూర్ మండల ప్రజలకు , అధికారులకు,మాజీ ప్రజా ప్రతినిధులకు, యువతి యువకులకు చండూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకన్న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొత్త సంవత్సరం లో సంతోషంగా,ఆరోగ్యకరంగా ఉండాల ని కోరారు.ప్రేమ అనురాగాల తో, ఆనందంగా,శాంతి సంతోషాలతో నిండి పోవాలని ఆశిస్తూ జీవితంలో ప్రతి ఒక్కరు కొత్త అడుగులు వేయాలని కోరారు.

## చింతపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ నవీన్ కుమార్, ఎస్ ఐ బి యాదయ్య,మిత్రులతో కలిసి తెలంగాణ శాసనసభ న్యూస్ దినపత్రిక కాలమాని ని ఆవిష్కరణ.

**నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం తెలంగాణ శాసనసభ న్యూస్ దినపత్రిక**

- రాగద్వేషాలకు అతీతంగా కథనాలు శాసనసభకేసాధ్యం.
- వాస్తవాలను వెలికి తీసే పత్రిక తెలంగాణ శాసనసభ.
- నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి, సబ్ ఇన్స్పెక్టర్ బీనమోని యాదయ్య.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 1 :** సంచలన కథనాలతో ప్రజలకు సమగ్ర సమాచారం అందిస్తున్న తెలంగాణ శాసనసభ న్యూస్ దినపత్రిక 2025 కాలమాని ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. చింతపల్లి పోలీస్ స్టేషన్ లో క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బీనమోని యాదయ్య. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ నిజాయితీకి నిలువుటద్దంగా శాసనసభ కథనాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాగద్వేషాలకు అతీతంగా కథనాలు ఇస్తూ ప్రజలకు చేరువైందని, మున్ముందు కూడా ప్రజల పక్షాన శాసనసభ నిలవాలని ఆయన అభిలాషించారు. పత్రిక నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ వాస్తవానికి దగ్గరగా వార్తలు ఇస్తూ అన్ని వర్గాల మన్ననలను పొందిందని డివిజన్లోనే కాక రాష్ట్రం మొత్తం విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, నాళ్ల శివకుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొడ్డటి మధు యాదవ్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు గొడుగు శీను యాదవ్, గుండ్లపల్లి లక్ష్మణ్, మాసని సైదులు, నల్లవెల్లి సైదులు, బోడ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి సాయి సన్నిధిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం







**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 1 :** రెండో షిరిడీగా పేరుందిన చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శిరిడి సాయి సన్నిధిలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం నాడు అయ్యప్ప మహా పడి పూజ మహోత్సవం కన్నుల పండుగగా,అంగరంగ వైభవంగా అలంకార బ్రహ్మ శ్రీమాన్ శృంగారం ఆత్రేయచార్యులచే నిర్వహించారు. పడిపూజ మహోత్సవం సాయి సన్నిధి ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఉదయం 6 గంటలకు ప్రారంభమైన కార్యక్రమాలలో భాగంగా లక్ష్మీ గణపతి హొమం, తదుపరి బాబాకు మంగళ స్నానం,ఉదయం 10:30 నుండి అయ్యప్పస్వామికి 108 కిలోల నెయ్యితో అభిషేకం,అనంతరం మహాపడిపూజ అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది. సుదూర ప్రాంతాల నుండి సాయి భక్తులు,అయ్యప్ప భక్తులు సాయి సన్నిధికి చేరుకొని పూజాకార్యక్రమాలను కనులారా తిలకించి స్వామి వారి కృపకు పాత్రులై తరించారు.అనంతరం అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు. మహా పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేసిన సాయి భక్త జనులందరికీ పేరుపేరునా ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనుంజయ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య,ఉపాధ్యక్షుడు కుంభం పుల్లారెడ్డి, కోశాధికారి ఊరెకృష్ణయ్య, తడకమళ్ళ శ్రీను, అయ్యప్ప స్వాములు, అశేషప్రజానికం పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి శాసనసభ దినపత్రిక

- నూతన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన చండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్





ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు శాసనసభ దినపత్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామ బస్ స్టాండ్ దగ్గర శాసనసభ దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను చండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుక వెళ్తుందన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ శాసనసభ దినపత్రిక ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, బంగారిగడ్డ మాజీ ఎమ్.పీ.టీ.సి. పల్లె వెంకన్న, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జనార్దన్, కల్లెట్ల మారయ్య, ఇర్గి వెంకటేశం, బోయపల్లి బిక్షం, అందిర్కా శేఖర్, మర్రి మల్లేష్ , పోలే యాదయ్య, ఇర్గి సుధాకర్, జనార్దన్, ఇర్గి ఆనందం, చండూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, శాసనసభ దినపత్రిక ప్రతినిధి ఇర్గి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అవగాహన సదస్సు కార్యక్రమం- ఎస్సై వెంకట్ రెడ్డి

- మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన - గట్టుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ జి. వెంకట్ రెడ్డి




**చండూర్ జనవరి 1 (శాసనసభ న్యూస్) :** పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గట్టుప్పల్ మండలం పరిధిలోని అంతంపేట గ్రామంలో మంగళవారం రోజు పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా గట్టుప్పల్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఎమ్ ఆర్ ఓ, ఎమ్ పి డి ఓ, గ్రామ ప్రజ ప్రతినిధులు,గ్రామ ప్రజలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు







**చండూర్ డిసెంబర్ 1 (శాసనసభ న్యూస్) :** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పదమూడవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు నిరుపేదల సమక్షంలో కేకును కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని,నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియ జేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వర్లు, రమేష్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పంట పండింది... మరో వరం ప్రకటించిన నరేంద్రమోడీ



శాసనసభ / హైదరాబాద్ :కేంద్రంలో, రాష్ట్రంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వాలే ఉండటంతో అభివృద్ధి సజావుగా జరుగుతుందని జరుగుతున్న పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలు పథకాలకు సంబంధించి ఏపీని ఎంపిక చేయడంతోపాటు వివిధ పనులకు సంబంధించిన నిధులను కూడా శరవేగంగా విడుదల చేస్తోంది.అలాగే రైల్వేలకు సంబంధించి కూడా ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తోంది. ఇందులో భాగంగా అమరావతి రైల్వే లైను పనులు జరుగుతున్నాయి. దీంతోపాటు రైల్వే ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న వందేభారత్ స్లీపర్ రైలును ఏపీకి కేటాయించబోతున్నారు.విశాఖకు స్లీపర్ రావాలంటే 6 నెలల సమయం విశాఖపట్నం నుంచి మరిన్ని వందేభారత్ రైళ్లు నడిపించాలంటూ ప్రభుత్వం నుంచి కేంద్రానికి వినతులు వెళ్లాయి. అలాగే ఎంపీలంతా లోక్ సభలో ప్రస్తావించడంతోపాటు లేఖలు రాయడం, రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కలవడం జరిగాయి. ఇందులో భాగంగా విశాఖపట్నం నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ కేటాయించబోతున్నట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో వీటి ఉత్పత్తి జరుగుతోంది. తొలి వందేభారత్ స్లీపర్ జనవరిలో పట్టాలెక్కబోతోంది. దీన్ని ఏ స్టేషన్ నుంచి ఏ స్టేషన్ మధ్య తిప్పుతారనే విషయంలో స్పష్టత లేదు. తాజాగా విశాఖ నుంచి తిరుపతికి ఏపీ అడుగుతుండటంతో ఆరు నెలల్లో దీన్ని కేటాయించబోతున్నారు.

**విజయవాడ నుంచి బెంగళూరుకు కూడా**

ప్రస్తుతం వందేభారత్ స్లీపర్ పనులు జరుగుతుండటంతో వరుస ప్రకారం విశాఖకు రావాలంటే ఉత్పత్తి జరగడానికి ఆరునెలల సమయం పడుతోంది. అంటే జూన్ లో ఈ రైలు పట్టాలెక్కే అవకాశం ఉంది. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ కు రెండు, భువనేశ్వర్ కు ఒకటి, దుర్గ్ కు ఒకటి నడుస్తున్నాయి. స్లీపర్ వస్తే ఐదు రైళ్లవుతాయి. అలాగే విజయవాడ నుంచి నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, నంద్యాల, కర్నూలు, అనంతపురం మీదుగా బెంగళూరుకు వందేభారత్ నడపాలనే ప్రతిపాదనలు వెళ్లాయి. దీనిపై నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర మంత్రిని పలుమార్లు కలిసి విన్నవించారు. త్వరలోనే ఇది కూడా కార్యరూపం దాల్చబోతోందని అధికారులు చెబుతున్నారు.

# మద్యం ప్రియులకు కిక్కిచ్చే వార్త.. వైన్స్ షాపులు, బార్ల సమయ వేళల పొడిగింపు!



శాసనసభ /హైదరాబాద్ : ఈ ఏడాది ముగియబోతోంది. ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ డిసెంబర్ 31న పార్టీతో ఎంజాయ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇక డిసెంబర్ 31న మద్యం ప్రియులకు పండగే..పండగ. మందు పార్టీ చేసుకునేందుకు ముందుగానే ప్రిపేర్ అవుతుంటారు. కొందరైతే 31 కోసం ముందస్తుగానే మద్యాన్ని కొనుగోలు చేస్తుంటారు. మద్యం షాపులకు ఫుల్లు గిరాకీ. ఈ నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రభుత్వం వివిధ ప్రత్యేక కార్యక్రమాలు, కార్యక్రమాలను గ్రీన్‌లైట్ చేసింది.గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కొన్ని షరతులకు లోబడి తన అధికార పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతులు మంజూరు చేసింది. పార్టీలు, పబ్‌లలో డ్రగ్స్ వాడకుండా చూడాలని ఈవెంట్ నిర్వాహకులను ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు కూడా జారీ చేశారు. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వైన్ షాపులను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచడానికి అనుమతించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

# పైకి చూసి ఉత్తుత్తి చాక్లెట్లు అనుకునేరు.. అసలు మ్యాటర్ తెలిస్తే



థర్టీ ఫస్ట్ రోజు లైన్ క్రాస్ చేస్తే తాటతీస్తాం. డ్రగ్స్ వాడారో దబిడిదిబిడే. అక్రమ మద్యంతో దొరికారా అంతుచూస్తాం అంటూ నిన్ననే సీరియస్ వార్నింగ్ ఇచ్చారు పోలీసులు.అయినప్పటికీ కేటుగాళ్లు తగ్గేదేలే అంటున్నారు. తాజాగా చాక్లెట్ల రూపంలో గంజాయి తరలిస్తున్న కంత్రిగాళ్ల ఆటకట్టించారు ఎక్సైజ్ పోలీసులు. వివరాల్లోకి వెళ్తే.. కోదాడలో గంజాయి ముఠా గుట్టురట్టయింది. చాక్లెట్ల రూపంలో గంజాయిని తరలిస్తున్న కేటుగాళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఎక్సైజ్ పోలీసులు.గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని హైదరాబాద్ నుంచి కోదాడకు రోడ్డు మార్గంలో తీసుకెళ్తుండగా.. పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వారి దగ్గరున్న 25 గంజాయి చాక్లెట్ల బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ఆ 25 బ్యాగుల్లో వెయ్యికిపైగా గంజాయి చాకెట్లు ఉన్నట్టు గుర్తించారు. కాగా, ఈ ఘటనలో పోలీసుల ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయగా.. నిందితులు ఒడిశాకు చెందినవారిగా తెలుస్తోంది. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రుణాల గవేతదారులపై చర్యలేవీ !



మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నా రు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు.బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి.బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు,కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజు రోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు,కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది.అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

# నేను ఇక్కడెందుకు ఉన్నా..? మృత్యుంజయుల తొలి స్పందన!



శాసనసభ / హైదరాబాద్ : దక్షిణ కొరియాలోని ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదంలో మొత్తం 179 మంది ప్రాణాలు కోల్పోగా కేవలం ఇద్దరు మాత్రమే మృత్యుంజయులుగా మిగిలారు.ఈ ఇద్దరిని ఫ్లైట్ అటెండెంట్‌లుగా గుర్తించారు. అందులో ఒకరు మహిళ, మరొకరు పురుషుడు కాగా.. వారిద్దరికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు సమాచారం. అయితే, వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకునేందుకు ప్రయత్నించిన వైద్యులకు ఆసక్తికర సమాధానం రావడం గమనార్హం.విమాన ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన వారిని తొలుత స్థానిక మోక్పో హాంకూక్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అనంతరం సియోల్‌లోని ఎవా ఆసుపత్రికి తరలించారు. ఓ ఫ్లైట్ అటెండెంట్ లీ (33)గా గుర్తించారు. అతడి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసిన వైద్యులతో.. "అసలేం జరిగింది? నేను ఇక్కడెందుకు ఉన్నా?" అంటూ సమాధానం వచ్చింది. ల్యాండింగ్ సమయంలో సీటు బెల్టు పెట్టుకోవడం మాత్రమే తనకు గుర్తుందని, ఆ తర్వాత ఏం జరిగిందో గుర్తులేదని చెప్పినట్లు వైద్యులు తెలిపారు. అతడు షాక్‌కు గురైనట్లు తెలుస్తోందని, ప్రయాణికుల సేవల ఇన్‌ఛార్జ్‌గా ఉన్న అతడు విమానం తోక భాగంలో కూర్చున్నాడని చెప్పారు. అతడి భుజానికి,తలకు గాయాలైనట్లు వెల్లడించారు.ప్రాణాలతో బయటపడిన మరో అటెండెంట్‌ను క్వాన్ (25)గా గుర్తించారు. ఆమెకు తూర్పు సియోల్‌లోని అసన్ మెడికల్ సెంటర్‌లో చికిత్స అందిస్తున్నారు. తల, పొత్తికడుపుతోపాటు కాళ్లకు గాయాలైనట్లు వైద్యులు వెల్లడించారు. ఆమెకు ప్రాణాపాయం లేదని పేర్కొన్న వైద్యులు.. ప్రమాదం గురించి అడిగేందుకు సమయం లభించలేదని చెప్పారు.ఇదిలాఉంటే, జెజు ఎయిర్‌కు చెందిన బోయింగ్ 737-800 జెట్ విమానం.. థాయ్‌లాండ్ నుంచి 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో సియోల్‌కు 290 కిలోమీటర్ల దూరంలోని ముయాన్‌కు బయలుదేరింది. ముయాన్‌లో దిగుతుండగా విమానం ముందు భాగంలోని ల్యాండింగ్ గేర్ తెరుచుకోలేదు. దీంతో విమానం రన్‌వేపై జారుతూ.. నిప్పురవ్వలు రాజేస్తూ రక్షణ గోడ వైపు దూసుకెళ్లింది. వేగాన్ని నియంత్రించడం సాధ్యం కాలేదు. దాంతో ఎదురుగా ఉన్న గోడను ఢీకొట్టి పేలిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో ఇద్దరు మినహా ఏ ఒక్కరూ ప్రాణాలతో బయటపడలేదు.

# రోటీని డైరెక్ట్‌గా గ్యాస్ మంటపై కాల్చి తింటున్నారా? దీంతో వచ్చే డేంజర్ జబ్బు ఎంటో తెలుసా?



శాసనసభ / హైదరాబాద్ : రోజువారీ ఆహారంలో రోటీ ఒక ముఖ్యమైన భాగంగా ఉంటోంది.దీనిని భారతీయులు ప్రధాన ఆహారంగా వాడే ఒక పొడి గోధుమ పిండి (అటా)తో తయారు చేస్తారు. ఇది ఆహారంగా విస్తృతంగా ఉపయోగించబడే ముఖ్యమైన ఆహార పదార్థాల్లో ఒకటి ఉంది.అయితే, రోటీని గ్యాస్ మంటపై నేరుగా కాల్చి తినడం చాలా మందిలో అలవాటుగా మారింది . ఈ పద్ధతిలో చాలామంది రోటీలు మెత్తగా, పొంగుతూ రావాలని ఇలా చేస్తుంటారు.కానీ,ఇలా చేయడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.క్యాన్సర్ కారకాలు ఏర్పడటం: రోటీని డైరెక్ట్‌గా గ్యాస్ మంటపై కాల్చినప్పుడు అధిక ఉష్ణోగ్రతల వద్ద కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. ముఖ్యంగా, పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్, హెటెరోసైక్లిక్ అమైన్స్ వంటివి ఏర్పడతాయి.ఇవి క్యాన్సర్‌కు కారణమయ్యే కారకాలుగా గుర్తించబడ్డాయి. మాంసాహారాలను అధిక ఉష్ణోగ్రత వద్ద వండినప్పుడు కూడా ఇవి ఏర్పడతాయి. ఈ రసాయనాలుని దెబ్బతీస్తాయి, తద్వారా క్యాన్సర్ కణాలు వృద్ధి చెందే అవకాశం ఉంది.వాయు కాలుష్యం: గ్యాస్ స్టవ్ నుండి విడుదలయ్యే వాయువులు, ముఖ్యంగా నైట్రోజన్ డయాక్సైడ్ , ఆరోగ్యానికి హానికరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. రోటీని డైరెక్ట్‌గా మంటపై కాల్చినప్పుడు, ఈ కాలుష్యం మరింత పెరుగుతుంది. ఈ వాయువులు శ్వాసకోశ సమస్యలను, ముఖ్యంగా ఆస్తమా ఉన్నవారికి, మరింత తీవ్రతరం చేస్తాయి.జీర్ణ సమస్యలు: రోటీని సరిగ్గా కాల్చకపోతే లేదా మరీ ఎక్కువగా కాల్చితే, అది జీర్ణం కావడం కష్టం అవుతుంది. దీనివల్ల కడుపు నొప్పి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. మాడిన రోటీలో కార్బన్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థకు అంత మంచిది కాదు.పోషక విలువల నష్టం: రోటీని ఎక్కువగా కాల్చడం వల్ల అందులోని కొన్ని పోషకాలు, ముఖ్యంగా విటమిన్లు , ఖనిజాలు నశించే అవకాశం ఉంది. అధిక ఉష్ణోగ్రత వద్ద పోషకాలు విచ్ఛిన్నమవుతాయి, దీనివల్ల రోటీ యొక్క పోషక విలువ తగ్గుతుంది.

నల్లటి మచ్చలు: రోటీని డైరెక్ట్‌గా మంటపై కాల్చినప్పుడు నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఇవి కాల్చిన ఆహారంలో సాధారణం, కానీ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. : డైరెక్ట్‌గా కాల్చేటప్పుడు అజాగ్రత్తగా ఉంటే మంటలు వచ్చే ప్రమాదం కూడా ఉంది.

**పరిష్కారాలు-ప్రత్యామ్నాయాలు:**

రోటీని నేరుగా మంటపై కాల్చకుండా, తవ్వా (పెనం) మీద కాల్చడం మంచిది. ఇది రోటీని సమానంగా కాల్చడానికి , హానికరమైన రసాయనాలు ఏర్పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. ఒకవేళ డైరెక్ట్‌గా కాల్చాల్సి వస్తే, మంటను తక్కువగా ఉంచాలి . రోటీని ఎక్కువగా కాల్చకుండా జాగ్రత్త పడాలి. గ్యాస్ స్టవ్ ను తరచుగా శుభ్రం చేయడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు. బర్నర్‌లు శుభ్రంగా ఉంటే గ్యాస్ సమర్థవంతంగా మండుతుంది. వంట చేసే ప్రదేశంలో మంచి వెంటిలేషన్ ఉండటం చాలా ముఖ్యం. ఎగ్జాస్ట్ ఫ్యాన్ లేదా కిటికీలు తెరిచి ఉంచడం ద్వారా కాలుష్య వాయువులు బయటకు వెళ్తాయి. రోటీలను ఎయిర్ ఫ్రైయర్‌లో కూడా కాల్చవచ్చు. ఇది ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం.రోటీని డైరెక్ట్‌గా గ్యాస్ మంటపై కాల్చడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, సాధ్యమైనంత వరకు తవ్వా మీద కాల్చడం లేదా ఇతర ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగించడం మంచిది. ఆరోగ్యకరమైన వంట పద్ధతులను పాటించడం ద్వారా మనం అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.రోటీని డైరెక్ట్‌గా గ్యాస్ మంటపై కాల్చి తింటున్నారా? దీంతో వచ్చే డేంజర్ జబ్బు ఎంటో తెలుసా?

రోజువారీ ఆహారంలో రోటీ ఒక ముఖ్యమైన భాగంగా ఉంటోంది.దీనిని భారతీయులు ప్రధాన ఆహారంగా వాడే ఒక పొడి గోధుమ పిండి (అటా)తో తయారు చేస్తారు. ఇది ఆహారంగా విస్తృతంగా ఉపయోగించబడే ముఖ్యమైన ఆహార పదార్థాల్లో ఒకటి ఉంది.అయితే, రోటీని గ్యాస్ మంటపై నేరుగా కాల్చి తినడం చాలా మందిలో అలవాటుగా మారింది . ఈ పద్ధతిలో చాలామంది రోటీలు మెత్తగా, పొంగుతూ రావాలని ఇలా చేస్తుంటారు. కానీ, ఇలా చేయడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

క్యాన్సర్ కారకాలు ఏర్పడటం: రోటీని డైరెక్ట్‌గా గ్యాస్ మంటపై కాల్చినప్పుడు అధిక ఉష్ణోగ్రతల వద్ద కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. ముఖ్యంగా, పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్, హెటెరోసైక్లిక్ అమైన్స్ వంటివి ఏర్పడతాయి. ఇవి క్యాన్సర్‌కు కారణమయ్యే కారకాలుగా గుర్తించబడ్డాయి. మాంసాహారాలను అధిక ఉష్ణోగ్రత వద్ద వండినప్పుడు కూడా ఇవి ఏర్పడతాయి. ఈ రసాయనాలుని దెబ్బతీస్తాయి, తద్వారా క్యాన్సర్ కణాలు వృద్ధి చెందే అవకాశం ఉంది.వాయు కాలుష్యం: గ్యాస్ స్టవ్ నుండి విడుదలయ్యే వాయువులు, ముఖ్యంగా నైట్రోజన్ డయాక్సైడ్ , ఆరోగ్యానికి హానికరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. రోటీని డైరెక్ట్‌గా మంటపై కాల్చినప్పుడు, ఈ కాలుష్యం మరింత పెరుగుతుంది. ఈ వాయువులు శ్వాసకోశ సమస్యలను, ముఖ్యంగా ఆస్తమా ఉన్నవారికి, మరింత తీవ్రతరం చేస్తాయి.

జీర్ణ సమస్యలు: రోటీని సరిగ్గా కాల్చకపోతే లేదా మరీ ఎక్కువగా కాల్చితే, అది జీర్ణం కావడం కష్టం అవుతుంది. దీనివల్ల కడుపు నొప్పి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. మాడిన రోటీలో కార్బన్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థకు అంత మంచిది కాదు.పోషక విలువల నష్టం: రోటీని ఎక్కువగా కాల్చడం వల్ల అందులోని కొన్ని పోషకాలు, ముఖ్యంగా విటమిన్లు , ఖనిజాలు నశించే అవకాశం ఉంది. అధిక ఉష్ణోగ్రత వద్ద పోషకాలు విచ్ఛిన్నమవుతాయి, దీనివల్ల రోటీ యొక్క పోషక విలువ తగ్గుతుంది.

నల్లటి మచ్చలు: రోటీని డైరెక్ట్‌గా మంటపై కాల్చినప్పుడు నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఇవి కాల్చిన ఆహారంలో సాధారణం, కానీ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. : డైరెక్ట్‌గా కాల్చేటప్పుడు అజాగ్రత్తగా ఉంటే మంటలు వచ్చే ప్రమాదం కూడా ఉంది.

**పరిష్కారాలు-ప్రత్యామ్నాయాలు:**

రోటీని నేరుగా మంటపై కాల్చకుండా, తవ్వా (పెనం) మీద కాల్చడం మంచిది. ఇది రోటీని సమానంగా కాల్చడానికి , హానికరమైన రసాయనాలు ఏర్పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. ఒకవేళ డైరెక్ట్‌గా కాల్చాల్సి వస్తే, మంటను తక్కువగా ఉంచాలి . రోటీని ఎక్కువగా కాల్చకుండా జాగ్రత్త పడాలి. గ్యాస్ స్టవ్ ను తరచుగా శుభ్రం చేయడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు. బర్నర్‌లు శుభ్రంగా ఉంటే గ్యాస్ సమర్థవంతంగా మండుతుంది. వంట చేసే ప్రదేశంలో మంచి వెంటిలేషన్ ఉండటం చాలా ముఖ్యం. ఎగ్జాస్ట్ ఫ్యాన్ లేదా కిటికీలు తెరిచి ఉంచడం ద్వారా కాలుష్య వాయువులు బయటకు వెళ్తాయి. రోటీలను ఎయిర్ ఫ్రైయర్‌లో కూడా కాల్చవచ్చు.రోటీని డైరెక్ట్‌గా గ్యాస్ మంటపై కాల్చడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, సాధ్యమైనంత వరకు తవ్వా మీద కాల్చడం లేదా ఇతర ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగించడం మంచిది. ఆరోగ్యకరమైన వంట పద్ధతులను పాటించడం ద్వారా మనం అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
గురువారం 02 జనవరి - 2024






## 2021లోనే పాటలు.. అంజలికి జాతీయ అవార్డు: 'గేమ్ ఛేంజర్' విశేషాలు పంచుకున్న తమన్

రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. కియారా అద్వాణీ హీరోయిన్.అంజలి, శ్రీకాంత్, నవీన్ చంద్ర, ఎస్.జె. సూర్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ 50వ సినిమా 2025 జనవరి 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు తమన్ ఎక్స్ వేదికగా మీడియా, అభిమానులతో చిట్‌చాట్‌లో పాల్గొని, పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.'వేవ్స్'.. అసలైన గేమ్ ఛేంజర్: ప్రధాని మోదీ ప్రకటనపై రామ్ చరణ్ హర్షం'గేమ్ ఛేంజర్' అన్ని అంశాల్లోనూ భారీ చిత్రం. పాటలన్నింటినీ 2021 డిసెంబరులోపే పూర్తి చేశా. శంకర్ సర్ సినిమాకి అంత వేగంగా కంపోజింగ్ అయిపోతుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. అవి బయటకు రాకుండా చాలా జాగ్రత్త పడ్డాం. వాటి చిత్రీకరణ విషయంలో శంకర్, నిర్మాత దిల్ రాజు ఎక్కడా రాజీపడలేదు. 'జరగండి జరగండి' పాట అద్భుతం. కళ్లజోడు లేకుండానే 3డీ చూసినట్టు ఉంటుంది. ఇందులో ఆరు పాటలున్నాయి. జనవరి 4న రెండు సాంగ్స్ విడుదల చేయనున్నాం. రిలీజ్‌కు మరో బిట్ సాంగ్ (డ్యాన్స్‌కు ప్రాధాన్యమున్న పాట) కూడా ఉంది. ఆయనతో కలిసి పని చేయాలనే నా డ్రీమ్ ఈ చిత్రంతో నెరవేరింది. ఈ సినిమాతో శంకర్ ఎడిటింగ్ విషయంలో కొత్త ట్రెండ్ సెట్ చేయబోతున్నారు. మూవీ సెకండాఫ్ రేసీగా ఉంటుంది. రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ అదుర్స్. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో చరణ్, అంజలి పాత్రకు ప్రశంసలు దక్కుతాయి. అంజలికి జాతీయ అవార్డు వస్తుందనుకుంటున్నా. 'ఇండియన్ 2' ఫలితంపై కాస్త నిరాశ చెందిన డైరెక్టర్ శంకర్ 'గేమ్ ఛేంజర్'తో హిట్ కొట్టేస్తారు" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మార్కో.. మలయాళ హిట్ మూవీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తుందా?




మలయాళంలో కంటెంట్ ప్రధానంగా సాగే, సున్నితమైన కథలదే హవా. కానీ అందుకు భిన్నమైన కథతో రూపొంది, అక్కడ మంచి వసూళ్లు రాబడుతోన్న చిత్రం.. మార్కో. తెలుగులో అనువాదమైన ఆ చిత్రం జనవరి 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.మంగళవారం ప్రివ్యూ షో ప్రదర్శితమైంది. ఉన్ని ముకుందన్ హీరోగా నటించిన ఈ చిత్రం ఎలా ఉందో తెలుసుకునే ముందు కథేమిటో చూద్దాం కథేంటంటే?: అడట్టు కుటుంబం పెంచుకున్న వారసుడు మార్కో (ఉన్ని ముకుందన్). తన వారసత్వం విషయంలో ఇంట్లో భిన్నాభిప్రాయాలు ఉన్నా, ఇంటికి పెద్ద కొడుకైన జార్జ్ (సిద్ధిఖ్) తన సొంత తమ్ముడు విక్టర్ (ఇషాన్ షౌకత్)తో సమానంగా మార్కోని చూస్తాడు. అంధుడైన విక్టర్‌కి మార్కో అంటే ప్రాణం. తనకి కళ్లొస్తే మొదట చూసేది మార్కోనే అని చెబుతుంటాడు. అలాంటి విక్టర్‌ని కొంతమంది యాసిడ్ దాడితో హత్య చేస్తారు. ఆ హత్య ఎందుకు జరిగింది? దానికి కారకులు ఎవరు?వారిని మార్కో ఎలా మట్టుబెట్టాడన్నది మిగతా కథ ఎలా ఉందంటే?: ప్రతీకారం ప్రధానంగా.. హింసకి పరాకాష్ట అనిపించే సన్నివేశాలతో సాగే కథ ఇది. సున్నిత మనస్కులు ఈ సినిమాకి దూరంగా ఉండటమే మేలు. డబ్బున్న ఓ పెద్ద కుటుంబం, వ్యాపార సామ్రాజ్యం, శత్రువులు, వీళ్ల మధ్యలో ఓ పెంపుడు వారసుడు అనేది ఈ సినిమా నేపథ్యం. కథ, కథనాల గురించి పెద్దగా చెప్పుకోవాల్సింది ఏమీ లేదు. విక్టర్ హత్య, మార్కో పరిచయంతోనే కథా గమనం ఏమిటో తెలుస్తుంది. అయితే శత్రువులు తన చుట్టూ ఉండగానే, కథానాయకుడు తన తమ్ముడిని ఎవరు హత్య చేశారన్నది ఎలా కనిపెడతాడన్న అంశం ఆరంభంలో ఆసక్తిని రేకెత్తిస్తుంది.

## 'మిస్ యు 'డిజిటల్ ఎంట్రీ ఎప్పుడంటే...!



నటుడు సిద్ధార్థ్ తన రొమాంటిక్ ఎంటర్టైనర్ 'మిస్ యు' తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కళతిల్ సంతతిపోమ్ ఫేమ్ రాజశేఖర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆశిఖా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది.ఈ చిత్రం ద్విభాషా ఎంటర్‌టైనర్‌గా తమిళం మరియు తెలుగులో విడుదల అయ్యింది. ఈ సినిమా యొక్క డిజిటల్ రైట్స్ ని ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా జనవరి 26న అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. ఈ సినిమాలో జెపి, పొన్వన్నన్, నరేన్, అనుపమ, రామ, బాల శరవణన్, కరుణాకరన్, మారన్, షష్టిక కీలక పాత్రలు పోషిస్తున్నారు. జిబ్రాన్ సంగీత దర్శకుడు కాగా, కెజి.వెంకటేష్, దినేష్ పొన్‌రాజ్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ విభాగాలను చూసుకుంటున్నారు. 7 మైల్స్ పర్ సెకండ్ బ్యానర్‌పై శామ్యూల్ మాథ్యూ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దినేష్ ఎడిటర్ గా ఉన్నారు.




## రూ.1800 కోట్ల క్లబ్‌లోకి పుష్ప-2!

పుష్ప-2 ప్రభంజనం కొనసాగుతోంది. రిలీజైన మూడు వారాల్లోనే వరల్డ్ వైడ్‌గా రూ.1700 కోట్లు రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేయగా లాంగ్ రన్‌లో రూ. 1800 కోట్ల మార్క్ టచ్ చేసి బాహుబలి-2 రికార్డ్ బ్రేక్ చేసేలా ఉంది.ఇప్పటి వరకు వచ్చిన కలెక్షన్స్‌లో ఒక్క బాలీవుడ్ నుంచే దాదాపుగా సగం కలెక్షన్స్ రావడం విశేషం. దీంతో ఈ వీకెండ్ నాటికి పుష్ప -2 రూ.1800 కోట్ల క్లబ్ లో చేరడం ఖాయంగా కనిపిస్తుంది.అయితే ఇదే క్రేజ్ మరికొన్ని రోజులు ఉంటే ప్రభాస్ బాహుబలి 2 మీద ఉన్న అత్యధిక కలెక్షన్ల రికార్డును కూడా ఈ సినిమా చెరిపివేయనున్నట్లు తెలుస్తుంది. బాహుబలి 2 చిత్రం రూ.1800 కోట్ల వసూళ్లను సాధించి రెండో స్థానంలో ఉంది. దీనికంటే ముందు రూ.2300 కోట్లతో దంగల్ ఉంది. అయితే పుష్ప బాహుబలి 2 ని బీట్ చేయాలి అంటే పుష్ప 2 ఇంకో రూ.100 కోట్ల కలెక్షన్స్ రాబట్టాలి. ఇప్పటికే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడంతో మూవీ కలెక్షన్లపై భారీ ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ రికార్డును కొడుతుందా లేదా అనేది చూడాలి.

## బజ్: 'కుబేర' కోసం గాయకుడిగా మారిన ధనుష్



శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కోలీవుడ్ నటుడు ధనుష్ ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ రాబోయే తెలుగు సినిమాకి 'కుబేర' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.కుబేర చిత్రంలో రష్మిక మందన్న మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం పాత్ర పరిచయాలు మరియు గ్లింప్సె సంచలనం సృష్టిస్తూనే ఉంది. చివరి నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రం ఫిబ్రవరి 2025లో విడుదల కానుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ సినిమా కోసం ధనుష్ ఒక పాట పాడాడని రూమర్స్ వినిపిస్తున్నాయి.ఇది పరిచయ పాట అని ఫిలిం సర్కిల్ లో లేటెస్ట్ టాక్. అయితే అధికారిక నిర్ధారణ మూవీ మేకర్స్ రావలిసిఉంది. ఈ చిత్రంలో నాగార్జున, జిమ్ సర్భ్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి సంగీతం దేవి శ్రీ ప్రసాద్, కెమెరా హ్యాండిల్ నికేత్ బొమ్మి, ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్ అందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి మరియు అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకాలపై సునీల్ నారంగ్ మరియు పుస్కుర్ రామ్ మోహన్ రావు భారీ బడ్జెట్‌తో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## ఈ ఏడాదికి బెస్ట్ సినిమా.. 'అమరన్'పై జాన్వీ కపూర్ రివ్యూ..

శివకార్తికేయన్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అమరన్'. ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా విజయాన్ని సాధించింది. 2014లో జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఈ చిత్రంపై ఇప్పటికే ఎంతోమంది స్టార్స్ ప్రశంసలు కురిపించారు. తాజాగా నటి జాన్వీకపూర్ (%జీఖఅఫ్త్రజఱ ఖుజాశీశీ%) ఈ చిత్రంపై రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాదికి 'అమరన్' బెస్ట్ చిత్రమని పేర్కొన్నారు. "ఈ సినిమా చూడటం కొంచెం ఆలస్యమైంది. ఈ చిత్రంలో ప్రతీ సన్నివేశం భావోద్వేగంతో నిండిఉంది. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించాను. 'అమరన్' నా హృదయాన్ని కదిలించింది. ఇందులోని ఎమోషన్స్ నా హృదయాన్ని బరువెక్కించాయి" అని రాసుకొచ్చారు.అక్టోబర్ 31న పలు భాషల్లో 'అమరన్' ప్రేక్షకుల ముందుకువచ్చింది. 'ఇండియాస్ మోస్ట్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా ఇది రూపొందింది. వరదరాజన్‌గా శివ కార్తికేయన్ నటించగా, భార్య ఇందు రెబెకా జాన్ వర్గీస్ పాత్రలో సాయిపల్లవి నటించారు. తమిళంలో సోనీ పిక్చర్స్‌తో కలిసి కమల్‌హాసన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ముకుంద్, ఇందు మధ్య సన్నివేశాలు హృద్యంగా తెరకెక్కించారు. వ్యక్తిగత జీవితమే కాకుండా, మరోవైపు వృత్తి జీవితాన్నీ అంతే సహజంగా తెరపై ఆవిష్కరించారు. హృద్యమైన ఓ ప్రేమకథతో పాటు, దేశభక్తిని రగిలించే సైనికుడి స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని పరిపూర్ణంగా ఆవిష్కరించిన ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది అందుబాటులో ఉంది.

## ఇంగ్లాండ్‌తో వన్డేలు, టీ20లు.. బుమ్రాకు విశ్రాంతి!



టీమ్ఇండియా ప్రస్తుతం బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. జనవరి 3 నుంచి సిడ్నీలో ఐదో (చివరి) టెస్టు ప్రారంభం కానుంది.ఈ మ్యాచ్ కాగానే టీమ్ ఇండియా స్వదేశానికి పయనం కానుంది. ఈ క్రమంలోనే కొత్త ఏడాదిలో ఇంగ్లాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. భారత్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ రెండు సిరీస్‌ల్లో టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కు విశ్రాంతి ఇచ్చే అవకాశముంది. ఇంగ్లాండ్ వన్డే సిరీస్ ముగిసిన వారానికే కీలకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదలవనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే బుమ్రాకు రెస్ట్ ఇవ్వనున్నారని సమాచారం. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలకు విశ్రాంతి ఇవ్వాలా? వద్దా అనే విషయంపై సెలక్షన్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు లయను అందుకోవడానికి వన్డే సిరీస్‌లో ఆడాలని రోహిత్, కోహ్లి ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ మధ్య బుమ్రాపై పనిభారం ఎక్కువవుతోంది. మెల్‌బోర్న్ టెస్టులో ఏకంగా 53.2 ఓవర్లు బౌలింగ్ చేశాడు. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య సిడ్నీలో ఐదో ప్రారంభంకానుంది. ఈ టెస్టులో ఆడితే బుమ్రా నాలుగు నెలల వ్యవధిలో 10 టెస్టులు పూర్తి చేసుకుంటాడు. ఈ ఆసీస్ పర్యటనలో ఇప్పటివరకు 141.2 ఓవర్లు బౌలింగ్ చేసి 30 వికెట్లు పడగొట్టాడు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోని ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల సిరీస్‌లలో బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.

భారత్, ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్ షెడ్యూల్
జనవరి 22 - తొలి టీ20 (కోల్‌కతా)
జనవరి 25 - రెండో టీ20 చెన్నైలో
జనవరి 28 - మూడో టీ20 (రాజ్‌కోట్)
జనవరి 31 - నాలుగో టీ20 (పుణె)
ఫిబ్రవరి 2 - ఐదో టీ20 (ముంబయి)

వన్డే సిరీస్ షెడ్యూల్
ఫిబ్రవరి 6 - తొలి వన్డే (నాగ్‌పూర్)
ఫిబ్రవరి 9 - రెండో వన్డే (కటక్)
ఫిబ్రవరి 12 - మూడో వన్డే (అహ్మదాబాద్)

## 'ట్రావిస్ హెడ్.. పంత్‌ని ఒక్కడినే కాదు.. భారతీయులందరిని అవమానించాడు'



ఆస్ట్రేలియాతో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో టీమ్ఇండియా 184 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. 340 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 155 పరుగులకు ఆలౌటైంది.రిషభ్ పంత్ (30బీ 104 బంతుల్లో) వికెట్‌తో మ్యాచ్ మలుపు తిరిగింది. యశస్వి జైస్వాల్, పంత్ జోడీని ట్రావిస్ హెడ్ విడగొట్టాడు. పంత్ వికెట్ తీసిన ఆనందంలో హెడ్ చేసుకున్న సంబరాలు ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. హెడ్ తన చేతి వేలిని మరో చేతిలో పెట్టి తిప్పుతూ సంబరాలు చేసుకున్నాడు. దీనిపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా భారత మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ కూడా హెడ్‌పై ఫైర్ అయ్యాడు. పంత్‌ను ఒక్కడినే కాదు.. 150 కోట్ల భారతీయులను అవమానించాడని, అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నాడు. 'మెల్‌బోర్న్ టెస్టు సమయంలో ట్రావిస్ హెడ్ ప్రవర్తించిన తీరు అసహ్యకరంగా ఉంది. జెంటిల్మెన్ గేమ్‌లో ఇలాంటి ప్రవర్తన అస్సలు మంచిది కాదు. క్రికెట్ మ్యాచ్‌ని పిల్లలు, మహిళలు, యువత, పెద్ద వయసు వారు ఆసక్తిగా చూస్తారు. అలాంటి సమయంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సింది పోయి ఇంత నీచంగా వ్యవహరించడం తగదు. అతను ఒక వ్యక్తిని (పంత్) మాత్రమే కాదు.. 150 కోట్ల మంది భారతీయులను అవమానించాడు. హెడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే భవిష్యత్‌లో ఇలాంటి చేయడానికి మరెవ్వరూ సాహసించరు' అని సిద్ధూ ట్విటర్ (ఎక్స్)లో రాసుకొచ్చాడు.భారత్ రెండో ఇన్నింగ్స్ సమయంలో ఫీల్డింగ్ చేస్తుండగా క్యాచ్ కోసం ప్రయత్నించిన సమయంలో హెడ్ చేతి వేలికి గాయమైంది. దీంతో వేలిని ఐస్ గ్లాస్‌లో పెట్టి నొప్పి నుంచి ఉపశమనం పొందాడు. ఇందుకు సంబంధించిన ఫొటోను ఇన్‌స్టా స్టోరీలో పెట్టాడు. మ్యాచ్ అనంతరం ఈ అంశంపై ఆసీస్ కెప్టెన్ కమిన్స్ కూడా వివరణ ఇచ్చాడు. 'నాథన్ లైయన్ బౌలింగ్‌లో హెడ్ క్యాచ్ పట్టడానికి ట్రై చేశాడు. అప్పుడు అతని వేలికి గాయమైంది. దీంతో వెంటనే ఫ్రిజ్ దగ్గరికి వెళ్లి ఐస్ గ్లాస్‌లో వేలు పట్టాడు. అందుకే అలా సంబరాలు చేసుకున్నాడు. అదో జోక్. అంతే తప్ప అందులో మరే ఉద్దేశం లేదు' అని కమిన్స్ వివరించాడు.

## క్రికెట్ ఆస్ట్రేలియా టెస్ట్ టీమ్ ఆఫ్‌ది ఇయర్.. కెప్టెన్‌గా బుమ్రా..!



టీమ్ ఇండియా సూపర్‌స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఆసీస్‌లో అరుదైన గౌరవం లభించింది. క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా ప్రకటించే టీమ్ ఆఫ్‌ది ఇయర్‌కు ఈ సారి కెప్టెన్‌గా మన జస్సీ పేరును ఎంపిక చేసింది.ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో అతడు దుమ్ము రేపిన సంగతి తెలిసిందే. ఈ జట్టులో టీమ్ ఇండియా యువ బ్యాటర్ యశస్వీ జైస్వాల్‌కు కూడా చోటు దక్కడం విశేషం.బుమ్రా మొత్తంగా ఈ ఏడాది 84 వికెట్లు తీసుకొన్నాడు. అతడి తర్వాత రెండో స్థానంలో ఉన్న హసరంగ కేవలం 64 వికెట్లు పడగొట్టాడు. ఇద్దరి మధ్య 22 వికెట్ల తేడా ఉండటమే బుమ్రా సత్తాను తెలియజేస్తోంది.టీమ్ ఇండియా 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ సాధించడానికి ప్రధాన కారణం కూడా బుమ్రానే. టీ20 ప్రపంచకప్‌లో కీలకమైన స్లాగ్ ఓవర్లను కట్టుదిట్టంగా వేసి వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు.. బోర్డర్ గావాస్కర్ ట్రోఫీలో కూడా తొలి మ్యాచ్‌లో జట్టుకు పెర్త్ వికెట్‌పై ఏకంగా 295 పరుగుల భారీ విజయాన్ని అందించాడు. సిరీస్ మొత్తంలో ఇప్పటి వరకు 30 వికెట్లను పడగొట్టాడు. మరోవైపు ఆసీస్ సారథి కమిన్స్ మాత్రం కేవలం 20 వికెట్లనే తీసుకొన్నాడు.మరోవైపు 2024 సీజన్‌లో జైస్వాల్ బ్యాటింగ్‌లో అదరగొట్టాడు. మొత్తం 15 మ్యాచ్‌లు ఆడి 1478 పరుగులు సాధించాడు. వీటిల్లో అత్యధికంగా 214 పరుగులు ఒక ఇన్నింగ్స్ చేశాడు. మూడు శతకాలు, 9 అర్ధశతకాలతో టాప్ స్కోరర్ ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ తర్వాతి స్థానంలో ఉన్నాడు.క్రికెట్ ఆస్ట్రేలియా 2024 జట్టు ఇదే.. జైస్వాల్ (భారత్) బెన్ డక్కెట్, జోరూట్ (ఇంగ్లాండ్), రచిన్ రవిచంద్ర (న్యూజిలాండ్) హారీ బ్రూక్ (ఇంగ్లాండ్) కమింద్ మెండిస్ (శ్రీలంక) అలెక్స్ కేరీ (ఆస్ట్రేలియా) మాట్ హెన్రీ (న్యూజిలాండ్) బుమ్రా(కెప్టెన్) (భారత్), హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా), కేశవ్ మహరాజ్ (దక్షిణాఫ్రికా)

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918